ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 22, అక్టోబర్ 2023 16 పేజీలు



ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మ వారు

16వ పేజీలో...





## హస్తంతో కుదిరిన.. దోస్తీ

**ప్రభాతవార్త, ఖమ్మం/కొత్తగూడెం:** కాంగ్రెస్, కామ్రేళ్ల నడుమ ఎట్టకేలకు పొత్తులు ఖరారయ్యాయి. ఇరు పార్టీల పొత్తులపై జాతీయ స్థాయిలో జరుగుతున్న చర్చలు శనివారం నాటికి ఎట్టకేలకు ఫలించాయి. సీపీఐ, సీపీఎం పార్టీలకు చెరో రెండు స్థానాలు ఇవ్వడానికి కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలోని కొత్తగూడెం సీటును సీపీఐకి కేటాయించగా వైరా సీటును సీపీఎంకు కేటాయించింది. వీటితో పాటు మిర్యాలగూడ, చెన్నూరు స్థానాలలో కూడా వామపక్ష అభ్యర్థులే పోటీలో ఉండబోతున్నారు. కొత్తగూడెం నుండి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పోటీచేయబోతుండగా, వైరా నుండి సీపీఎం అభ్యర్థిగా భూక్యా వీరభద్రంను రంగంలోకి దింపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**కొత్తగూడెం సీపీఐకే**

**వైరా సీటు సీపీఎంకు కేటాయింపు**



9లో...

## ఖమ్మం నగరంలో జరిగిన అభివృద్ధి పనులు మరెక్కడా జరగలేదు

గడచిన 9 ఏళ్ల కాలంలో అభివృద్ధి తప్ప దేని మీదా దృష్టి పెట్టలేదు

రాజధానిలో కేసీఆర్ ఏ పనులైతే అమలు చేస్తారో అవి ఇక్కడ అమలు చేసాం

గొంగళిపురుగులా ఉన్న ఖమ్మంను సీతాకోకచిలుకలా మార్చి చూపించా

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగరం 26వ డివిజన్ బ్రాహ్మణ బజార్ నందు సర్వదేవభట్ల అనంతరామం ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో జరిగిన పనులు మరెక్కడా జరగలేదని, గడచిన 9 ఏళ్ల కాలంలో అభివృద్ధి తప్ప దేని మీదా దృష్టి పెట్టలేదన్నారు.



16 లో..

## భద్రాద్రికి వస్తున్న అయోధ్య బాలరాముడు

- రథయాత్రకు ఏర్పాట్లు చేసిన శ్రీనృసింహ సేవా వాహిని



2వ పేజీలో...

## నిజామే నయం

ఖమ్మంలో ఖాసీం రజ్వీ పాలన

వేధింపులతో ప్రజలు వణికిపోతున్నారు

మంత్రి పువ్వాడపై తుమ్మల ఫైర్

ప్రభాతవార్త, ఖమ్మం

గతంలో ఖమ్మం నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోరుకున్నారని నేడు మాత్రం తమపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోరుకుంటున్నారని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇంత అరాచక పాలన నిజాం సమయంలోనూ చూడలేదని వీరి తీరు ఖాశీం రజ్వీని తలపిస్తుందని మండిపడ్డారు. ఖమ్మంలో శనివారం పలు ఆత్మీయ సమ్మేళనాలకు హాజరైన తుమ్మల మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ టార్గెట్‌గా నిప్పులు చెరిగారు. ఖమ్మం నగరంలో ప్రజల ఆస్థులకు రక్షణ కూడా లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా స మస్యల



16లో..

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

ఖమ్మం, అక్టోబర్ 21, ప్రభాతవార్త ః

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజీన శనివారం పేర్కొన్నారు.

## ముగ్గురు మావోయిస్టు ఆర్‌పీసీ సభ్యులు అరెస్టు

ఎన్నికలు బహిష్కరించాలనే 60 కరపత్రాలు స్వాధీనం

వివరాలు వెల్లడించిన ఏఎస్పీ పారితోష్ పంకజ్

2వ పేజీలో...

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. కాంకేర్ జిల్లాలోని కొయలి బెరా అటవి ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం



2లో...

ఇద్దరి మావోయిస్టులు మృతి

ధృవీకరించిన కాంకేర్ ఎస్పీ దివ్యాంగ్ పటేల్

# ముగ్గురు మావోయిస్టు ఆర్‌పీసీ సభ్యులు అరెస్టు




**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం డివిజన్‌లోని చర్ల మండలంలోని వెంకటచెరువు గ్రామ అటవీ ప్రాంతంలో చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బందితో నిర్వహించిన వాహన తనిఖీలలో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఆర్‌పీసీ (మిలిటెంట్లు) సభ్యులను అరెస్టు చేశారు. వారిని భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ పారితోష్ పంకజ్ ముందు హాజరుపరిచారు. విచారణ అనంతరం ఏఎస్పీ పాత్రికేయులకు ఆర్‌పీసీ సభ్యుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ .. పట్టుబడిన వారు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా వాసులని, ఉసూర్‌ఠాణా చిన్నఉట్లపల్లికు చెందిన మడివి గంగ మూడ, మడివి అంద, భీమారం గ్రామానికి చెందిన కొవ్వసి మంగులుగా గుర్తించడం జరిగిందని అన్నారు. వీరు పూజారి కాంకేర్ ఆర్‌పీసీ నందు మిలీషియా సభ్యులుగా ఉంటూ, నిషేధిత మావోయిస్టు పార్టీకి గత కొంతకాలంగా పనిచేస్తూ వారు చెప్పిన పనులను చేస్తుంటారని, అంతేకాకుండా నిషేధిత మావోయిస్టు పార్టీ నిర్వహించే మీటింగ్‌లకు, సభలకు ఇతర గ్రామాల నుండి ప్రజలను బలవంతంగా బెదిరించి తీసుకురావడం, మావోయిస్టు పార్టీ వారికి కావాల్సిన నిత్యావసర సరుకులు అందించడం లాంటివి చేస్తుంటారని, అందులో భాగంగా మావోయిస్టు పార్టీకి చెందిన ఛత్తీస్‌ఘడ్ అగ్ర నాయకులు, బెటాలియన్ కమాండర్ హిడ్మ, పామేడు ఏరియా కమిటీ సభ్యులు, అలాగే తెలంగాణ రాష్ట్ర సీపీఐ మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు దామోదర్, ఆజాద్, మధు, అరుణ, లచ్చన్న, మంగ్తు, అర్జున్, ఇతర దళ సభ్యులందరూ కలిసి తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికలను బహిష్కరించండి అని చెప్పే కరపత్రాలను చర్ల గ్రామ శివారులలో వేసి రావాలని అలాగే త్వరలో దీనికి సంబంధించిన మీటింగ్ ఉంటుందని, దానికి సిద్ధంగా ఉండాలని చెప్పే సమాచారం చేరవేయాలని పూజారి కాంకేర్ ఆర్‌పీసీ మిలీషియా సభ్యులైన పై ముగ్గురిని ఆదేశించి వీరికి 60 కరపత్రాలను ఇచ్చి పంపిచ్చగా, వీరు చర్ల గ్రామానికి పరిసర గ్రామాలలో అట్టి కరపత్రాలను వేయడానికి వస్తూ, వెంకట చెరువు గ్రామ శివారు వద్ద వాహన తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి తారసపడి, పారిపోవడానికి ప్రయత్నించగా వీరికి వెంబడించి పోలీసు వారు పట్టుకోవడం జరిగిందని వివరించారు. వీరి వద్ద నుండి 60 కరపత్రాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు. అంతేకాకుండా నిషేధిత మావోయిస్టు పార్టీకు ఎవరైనా సహకరించి సంఘ విద్రోహక చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో చర్ల సీ.ఐ బీ.రాజగోపాల్, ఎస్సైలు టీ.వీ.ఆర్.సూరి, ఆర్.నర్సి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# గెలుపు ఖాయం, మెజారిటీయే మీ బాధ్యత

## –కోదాడ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్



***కోదాడ రూరల్ ప్రభాతవార్త:***

శనివారం పట్టణంలోని గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మల్లయ్య యాదవ్ పాల్గొని శ్రేణులకు దిశా నిర్ధేశం చేశారు. తాను గెలిచిన నాటి నుండి నిత్యం ప్రజల వెన్నంటి ఉంటూ నేరుగా సంక్షేమ పథకాలను వారి ఇండ్లకే వెళ్లి అందజేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే ఓటమిపాలైన కాంగ్రెస్ నాయకురాలు నియోజకవర్గ ప్రజలతోపాటు కనీసం ఆ పార్టీ కార్యకర్తలను కూడా పట్టించుకోని విషయాన్ని గుర్తు చేశారు. నాలుగున్నర సంవత్సరాల వరకు గుర్తురాని ప్రజలు ఎన్నికలు రాగానే మళ్లీ అధికార వాంఛతో తనకు ఓటు వేయాలని అభ్యర్ధిస్తుంటే ఆ పార్టీ కార్యకర్తలే అసహనం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తనపై ప్రజలకు ఉన్న ఆదరాభిమానంతో ఓడిపోతాననే భయంతో నమ్మి ఓట్లేసిన ప్రజలను గాలికి వదిలేసి 2014లో అర్ధరాత్రి కోదాడను వదిలి హుజూర్నగర్‌కు పారిపోయిన ఘన చరిత్ర ఉత్తమ్ అని ఎద్దేవా చేశారు. హత్య రాజకీయాలకు సాండ్ వైను మైను ప్రైవేట్ క్లబ్బులకు తెర తీసిన ఉత్తమ్ దొంగే దొంగ అన్నట్లుగా తనపై చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సిరిపురంలో హత్య రాజకీయాలకు తెర లేపి శవాలపై పేలాలు ఏరుకున్నట్టుగా వ్యవహరించిన ఉత్తమ్‌కు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. చీకటి ఒప్పందంతో ఇక్కడ పెద్ద మనుషులు అనుకునే నాయకులు ఉత్తమ్‌తో కలిసి ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ధ్వజమెత్తారు. మంత్రి పదవుల కోసం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లుగా సొంత పార్టీని వదిలి బేర సారాలాడిన ఆయన సతీమణికి పరాభవం తప్పదన్నారు. ప్రస్తుత రాజకీయాలకు నీవు సరిపోవని, అప్పటి అధిష్టానం 2014లో తనకు టికెట్ ఖరారు చేస్తే పక్కలో బల్లెంల ఉత్తమ్‌తో చీకటి ఒప్పందం చేసుకొని ఊడగొట్టిన కుటిల చరిత్ర మరో పెద్ద మనిషిదని ఆయన ఎవరో అందరికీ తెలిసిందే అన్నారు. ప్రతి ఎన్నికలోను కోదాడ పట్టణ ప్రజలు మెజారిటీ ఇచ్చారని, తానే రుణపడి ఉంటానని, మరింత మెజారిటీ వచ్చే విధంగా ఈ 35 రోజులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నూతన ఎన్నికల ప్రణాళికను ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించే బాధ్యత శ్రేణులకు అప్పగిస్తామని అన్నారు. సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ సర్పంచ్ సత్యబాబు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో నాయకులు నయీం మధుసూదన్, దేవమణి పద్మజ, గట్ల కోటేశ్వరరావు, యువతుల కృష్ణయ్య, బెజవాడ, శ్రవణ్, గంధం పాండుతో పాటు బూత్ కమిటీ బాధ్యులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల ఆశయాలను సాధించాలి

***కోదడ రూరల్ ప్రభాతవార్త:***

పోలీస్ అమరవీరుల ఆశయాలను సాధించాలని కోదడ డిఎస్‌పి బి ప్రకాష్ పిలుపునిచ్చారు. శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక స్టేషన్‌లో సబ్ డివిజన్ పోలీసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమాజం రాష్ట్రం దేశ భద్రతల విషయంలో పోలీసుల పాత్ర ప్రముఖమైనదన్నారు. వివిధ విభాగాల పోలీసులు పలు రకాలైన సేవలను అందిస్తూ దేశాన్ని కాపాడుతున్నారన్నారు. పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకు సేవ చేస్తారని కొనియాడారు. రాబోయే ఎన్నికల సమయంలో ప్రజలందరూ పోలీస్ విభాగానికి తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్క పోలీస్ అమరవీరుల ఆశయాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్



పరిధిలోని కోదాడ టౌన్ రూరల్ గరిడేపల్లి హుజూర్నగర్ నేరేడుచర్ల పాలక వీడు మఠంపల్లి మేళ్లచేరువు తదితర ప్రాంతాల నుండి సమారు 120మంది రక్తదానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామే నయం

(మొదటి పేజీ తరువాయి..)

పరిష్కారం కోసం ఉద్యమాలు చేసే కమ్యూనిస్టు పార్టీలపై సైతం కేసులు పెట్టడం ఖమ్మంలోనే చూస్తున్నామని అన్నారు. భూ కబ్జాలు, ఆక్రమణలకు బరితెగించిన ముఠాలను పెచిపోషిస్తున్నదెవరో ప్రజలందరికీ తెలసని అన్నారు. అక్రమాలను, అన్యాయాలను నిలదీసిన వారిపై పీడీ యాక్ట్ కేసులు కూడా పెట్టారని ఇంత అరాచకం నిజాం పాలనలోనూ చూడలేదని దుమ్మబట్టారు. ఖమ్మంలో భయం లేకుండా బతకాలంటే, తిరిగి ప్రశాంతత నెలకొనాలంటే ఇటువంటి అరాచక శక్తులను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

(మొదటి పేజీ తరువాయి..)

అయ్యారన్న పక్కా సమాచారంతో డీఆర్‌జీ పోలీసులు పోలీసులు కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసుల రాకను గమనించిన మావోయిస్టులు కాల్పులకు పూనుకున్నారు. మావోయిస్టుల దాడిని ప్రతిఘడించిన పోలీసులు విధిగా ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఎదురుకాల్పులు కొద్దిసేపు జరిగాయి. దీంతో మావోయిస్టులు ఘటనా ప్రాంతం నుండి అటవీ ప్రాంతంలోకి జారుకున్నారు. కాల్పుల అనంతరం ఘటనా ప్రాంతాన్ని పరిశీలించగా ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టులు వదిలి వెళ్ళిన సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు వదిలిన దాంట్లో ఇన్సాఫ్ రైఫిల్ లోడెడ్ గన్, ఇతర కిట్ బ్యాగులు లభ్యం అయ్యాయి. పారిపోయిన మావోయిస్టుల కోసం పోలీసులు కూంబింగ్‌ను ముమ్మరంగా చేశారు.

# లలిత త్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనం

***నడిగూడెం అక్టోబర్ 21 ప్రభాతవార్త***

మండలంలో దేవీ నవరాత్రుల వేడుకలు ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శనివారం దుర్గాదేవి లలితా త్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నడిగూడెం, రామాపురం, రత్నవరం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాల్లో శరన్నవరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయి. పలు గ్రామాల్లో మహా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్య లో అన్నదానంలో పాల్గొన్నారు. తీర్ధప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

# నీరు నిలిపివేతతో ఎండుతున్న వరిపైర్లు

***నడిగూడెం అక్టోబర్ 21 ప్రభాతవార్త***

సాగర్ ఎడమకాలువ నీరు నిలిపివేయడంతో చివరి భూములకు నీరందక ఎండిపోతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్‌అన్నారు. పంట చేతికొచ్చే సమయంలో నీరు నిలిపివేయడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. మరో 10రోజుల పాటు నీరు విడుదల చేస్తే వరిపైర్లు ఎండిపోకుండా పంట చేతికొచ్చే అవకాశం ఉంటుందన్నారు. మండలంలోని ఎడమ కాలువ కింద చివరి భూములు ఎండిపోయే పరిస్థితికి వచా ్చయన్నారు. మరో నాలుగైదు రోజుల పాటు నీరందకపోతే పూర్తిస్థాయిలో ఎండిపోయి పెట్టిన పెట్టుబడులు పూడక రైతులు నష్టపోతారన్నారు. ప్రభుత్వం స్పందించి మరో 10రోజుల పాటు సాగర్‌నీరు విడుదల చేయాలని ఆయన కోరారు.

# సమన్వయంతో పని చేయాలి : ఎంపిపి

***చిలుకూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త ;***

అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు. మండలకకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. మండలంలోని గ్రామాల అభివృద్ధికి పార్టీలకతీతంగా పాటు పడాలని తెలిపారు. అననంతరం వివిద శాఖల అధికకారులు తమ తమ నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొలిశెట్టి సిరీష నాగేంద్రబాబు, ఎంపిడివో ఈదయ్య, ఎఈ లక్ష్మణ్‌రెడ్డి, వివిద శాఖల అదికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రులలో అన్నదానం కార్యక్రమం

***చిట్యాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త:***

పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవా లయంలో దసరా శరన్న వరా త్రులలో భాగంగా శనివారం అమ్మవారు లలితా త్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. గోధుమగడ్డ రాంరెడ్డి కుటుంబ సభ్యులు సోలిపురం గిరధర్‌రెడ్డి భవాని ఆధ్వర్యంలో మధ్యాహనం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ శీలా సత్యనారాయణ, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, పూజారి దౌలతాబాద్ వాసుదేవశర్మ, డైరక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ద విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డిప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

# కోరుట్లలో పూలవనం

- ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన నాయకులు - బతుకమ్మను అందంగా పేర్చి ఆటలాడిన ఎమ్మెల్సీ కవిత




**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తెలంగాణ ప్రాంత పండగల విశిష్టతలు ప్రపంచానికి తెలిసే విధంగా, బతుకమ్మ పండగను ప్రపంచానికి చాటి చెప్పిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కోరుట్ల బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మొదటగా స్థానిక కోరుట్ల ప్రసాద్ సెలక్షన్ అధినేత బాలె నర్సయ్య, మధ్యాహ్నం 2గంటలకు వాసవీ కళ్యాణం మండపంలో, ప్రశాంత్, సుజాత, పిన్నంశెట్టి ఆనంద్, బొమ్మ రాజేశం ఇండ్లలోకి వెళ్లి బతుకమ్మలను అందంగా పేర్చి ఆటలాడారు. కోరుట్లలో పెద్ద ఎత్తున బతుకమ్మలను తయారు చేయడం, ఎమ్మెల్సీ కవిత పలు బతుకమ్మ పాటలను పాడగా కోరుట్ల పట్టణ పూలవనంగా మారింది. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మెన్ దావ వసంత, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, సుజాత, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్‌లతో పాటూ పలు వార్డుల కౌన్సిలర్లు, మహిళా నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

- పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా సిపి రెమా రాజేశ్వరీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, వివిధ సంఘటనలలో ఉగ్రవాదులచే అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ఈ సంవత్సరం అసువులు బాసిన 189 మంది పేర్లను గోదావరిఖని ఏసిపి తుల శ్రీనివాస రావు చదివారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి సిపి, అధికారులు, సిబ్బంది నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని, దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో 189 మంది తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసిన పోలీసులను స్మరిస్తూ అమరవీరులకు నివాళి అర్పించడం జరిగింది. అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించుకోవడం జరిగిందని అన్నారు. పోలీసు అమరవీరుల వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, కుటుంబాల సంక్షేమాన్ని, వారికి ఆర్థిక, ప్రయోజనకరమైన సర్వస్వం లభింపజేయడం, వారి పిల్లలకు ఎడ్యూకేషన్ ఉద్యోగ పరంగా సపోర్ట్ చేస్తూ ప్రతీ ఒక్క సమయంలో వారికి అండగా ఉంటామని అన్నారు. ప్రజల, దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. అనంతరం అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందజేశారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ కమీషనరేట్ ఆవరణలో అధికారులు, సిబ్బంది కోసం రామగుండం సిపి పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ వెల్ఫేర్ క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి తుల శ్రీనివాస రావు, టాస్క్‌ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, సైబర్ క్రైం ఏసిపి రాజేష్, ట్రాఫిక్ ఏసిపి నర్సింహులు, ఏసిపి వెంకటేశ్వర్లు, ఏసిపి ఎఆర్ మల్లికార్జున్, ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వుడ్ ఇన్‌స్పెక్టర్లు, కమీషనరేట్ పోలీసు సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఎఓ నాగమణి, సిసి మనోజ్ కుమార్, ఎఆర్, సివిల్ పోలీస్ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలపై అధికారులతో సమావేశం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలపై సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 26 నుంచి నవంబర్ 9 వరకు నిర్వహించనున్న 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు 2022లో కమిటీ సభ్యులు తనిఖీ వస్తున్న క్రమంలో ఏరియాలో వార్షిక రక్షణ పక్షోత్సవాలలో ఏరియాలో చేయాల్సిన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, ఓసిపి 3 మెనేజర్ డి.రమేష్, ఓసిపి 3 రక్షణాధికారి భారత్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఎస్ఇ సిహెచ్‌పి సదానందం, ఎస్ఇ వర్క్‌షాప్ రాంరెడ్డి, ఎస్ఇ పవర్ సిస్టం నర్సిమ్ములు, వకీలుపల్లి రక్షణాధికారి రాం కుమార్, సంక్షేమాధికారిఓంకారి బాబు తదితరులున్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు భావితరాలకు మార్గదర్శకం

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 21 ప్రభాతవార్త**

ప్రజలకు సేవ చేసే పోలీస్ అమరుల త్యాగం మరవలేనిదని మిర్యాలగూ డిఎస్‌పి కె.వెంకటగిరి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద డిఎస్‌పి అధ్వర్యంలో అమరవీరులైన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడేందుకు, ప్రజలను రక్షించేందుకు తమ విధి నిర్వహణలో ఎందరో పోలీసులు తమ ప్రాణాలను అర్పించారన్నారు. దోపిడి దొంగలు, తీవ్రవాదులు, అసాంఘీకశక్తుల చేతుల్లో సంఘనటలు అనేకం ఉన్నాయన్నారు. ఏ ఉద్యోగంలో నైనా రాత్రి అయ్యే సరికి ఇంటికి చేరి కుటుంబ సభ్యులతో అనందంగా గడుపుతారని, కానీ 24గంటలు ప్రజారక్షణ తమ విధిగా ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా, అల్లర్లు, అఘాయిత్యాలు జరిగిన రేయిపగలు తేడా లేకుండా మరు క్షణమే అక్కడికి చేరుకొని శాంతిభద్రత పరిరక్షణతమ కర్తవ్యం అంటూ దూసుకపోయే వాళ్లు పోలీసులన్నారు.

# నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి....దాసరి రమేష్ (40) గత 20రోజుల క్రితం జీవితం మీద విరక్తి చెంది పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ యజమాని మృతితో భార్య, పిల్లలు బోరున విలపించారు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య రమాదేవి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

## తులిశమ్మ మృతి పట్ల మంత్రి పువ్వాడ నివాళి



**ఖమ్మం క్రైమ్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :**

ఖమ్మం నగరంలోని చైతన్యనగర్‌లో నివసిస్తున్న బిఆర్ఎస్ నాయకుడు సరిపుడి సతీష్, సరిపుడి గోపిసందేష్ నాయనమ్మ సరిపుడి తులిశమ్మ మృతి పట్ల శనివారం రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నివాళి అర్పించారు. ఆమె నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపుడి రమాదేవిసతీష్, నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు జాబిసెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌లీల వేడుకలకు ముస్తాబవుతున్న స్టేడియం



**రామగిరి-ప్రభాతవార్త:**

దసరా పర్వదినాన్ని పురస్కరించుకోని ప్రతి యేటా నిర్వహించే రామ్‌లీల వేడుకలకు సెంటినరీకాలని లోని రాణీరుద్రమదేవి స్టేడియం ముస్తాబవుతుంది. ప్రతియేడు లాగే ఈ సంవత్సరం బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆద్వర్యంలో వేడుకలు నిర్వహించడానికి రామ్‌లీల పనులు చురుగ్గా సాగుతున్నాయి. దసరా రోజు రాత్రి 7గంటలకు జడ్పీచైర్మన్ పుట్ట మధుకర్ ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ కార్యక్రమంలో రావణ వధతో పాటు నాగసర్పాలు, మల్లె పందిరి, బాంబుల చెట్టు, విజిలన పందిరి, రాకెట్ల మోతతో సెంటినరికాలని పరిసర ప్రాంత ప్రజలకు ఆహ్లాదం పంచనున్నారు. ఈ వేడుకలను తిలకించడానికి రామగిరి, కమాన్‌పూర్, మంథని మండలాల నుండి సుమారు 6వేల మంది నుంది 8వేల మంది వరకు హాజరవుతుండగా ఎన్నికల వేళ కావడంతో ఈ సంవత్సరం సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఆహుతలందరూ వేడులను తిలకించడానికి నిర్వాహకులు రెండురోజులుగా ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.




# తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి, నిరుద్యోగ యువత పాత్ర కీలకమైంది

**-ఉద్యోగాలు కల్పించని కేసీఆర్‌ని గద్దె దించేందుకు నిరుద్యోగ యువత నడుం బిగించాలి**

**-టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్**




భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

భద్రాచలం నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం ఎన్ఎస్‌యుఐ డివిజన్ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్ అధ్యక్షతన ఎమ్మెల్యే పొదెం వీరయ్య నివాసంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, భద్రాచలం మండలం కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ హాజరై మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్లలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలం చెందిందని, ఎంతో మంది ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్ చుట్టూ తిరుగుతూ వయస్సు మీద పడి ఇబ్బందులకు గురవుతున్నారని, మన ఉద్యోగాలు, మన నీళ్లు, మన నిధులు పేరుతో తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రంలో నిధులు వారి కుటుంబానికి, నీళ్లు వారి ఫామ్ హౌస్‌లకే, నియామకాలు మంత్రి పదవులతో వారి కుటుంబానికి జరిగాయని అన్నారు. విద్యార్థులు వారికి పదేళ్లలో జరిగిన అన్యాయానికి కేసీఆర్‌కు సరైన బుద్ధి చెప్పాలంటే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, మన ఓటు ద్వారా మన ప్రభుత్వాన్ని, మన నాయకులను ఎంచుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రతి సామాన్యుడికి, ప్రతి నిరుద్యోగికి న్యాయం జరుగుతుందని అన్నారు. విద్య, ఉపాధి అవకాశాలు మెరుగు అవ్వాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని చెప్పారు. ఈ సమావేశంఒల డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతరేల సుధీర్, డిస్టిక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాసముల్ల రాము, పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుందవరపు శ్యామ్, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు సూరంపూడి రాంప్రసాద్, కొల్లపూడి వరుణ్, కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శరన్నవరాత్రి మహోత్సవాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. శిల్పినగర్‌లోని శ్రీగాయత్రి దేవాలయం నందు గాయత్రి అమ్మవారు శ్రీకాలరాత్రిర్భయంకరీ అవతారం భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా కూరగాయల మార్కెట్‌లో వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి మండపంలో అమ్మవారి ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భం గా అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అదేవిధంగా సాయంత్రం అమ్మవారి మండపాల వద్ద బతుకమ్మ ఆటలను ఆడారు.





## ఉచిత విద్యుత్ అంటూ రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

**-సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్ ఆరోపణ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24 గంటలు విద్యుత్ ఇస్తున్నామంటూ రైతాంగాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీదర్, మర్మం చంద్రయ్యలు ఆరోపించారు. దుమ్ముగూడెం మండలం సుబ్బారావుపేట గ్రామంలో సీపీయం పార్టీ కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో వాళ్ళు పాల్గొని మాట్లాడుతూ .. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో పంటలు కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారని, 24 గంటలు ఉచితంగా విద్యుత్, రైతాంగానికి అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు విద్యుత్ సరఫరా చేయడం లేదని వారు ఆరోపించారు. గంట గంటకు విద్యుత్ కోతలు విధిస్తూ కొన్ని గ్రామాల్లో కేవలం 9 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారని, దీంతో వరి, మిర్చి, పత్తిచేన్‌లు ఎండిపోతున్నాయని వారు ప్రభుత్వంపై ఆరోపించారు. రైతులకు 24 గంటల కరెంటు అందడం లేదని, కేవలం మభ్యపెట్టే మాటలు రైతులకు చెబుతున్నారని వారు అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వానికి రైతాంగం తగిన గుణపాఠం చెపుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ సుబ్బారావుపేట గ్రామశాఖ కార్యదర్శి కుర్సం రామశెట్టి, తామ బుచ్చి, కుర్సం వెంకటేష్, కుర్సం బాలయ్య, సోందె వెంకటేష్, సోందె వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్రేక్‌ఫాస్ట్ పథకానికి విద్యార్థికి రూ.50లు చెల్లించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశపెట్టిన బ్రేక్‌ఫాస్ట్ పథకంలో ప్రతి పిల్లవాడికి రూ.50లు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులు దుమ్ముగూడెం ఎంఈవో కార్యాలయంలో శనివారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు జీ.పద్మ మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల, నర్సాపురం, మారాయిగూడెం, తదితర పాఠశాలలో ప్రభుత్వం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఒక పిల్లవాడికి రూ.10.10లు ఇచ్చి ప్రతి రోజు ఉదయం టిఫిన్ పెట్టాలని చెప్పడం సరైన విధానం కాదని, నిత్యావసర సరుకులు పెరుగుతున్న దృష్ట్యా బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమానికి ప్రతి పిల్లవాడికి రూ.50లు చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పనిభారం ఎక్కువైందని, ఆర్థికంగా వారు చితికిపోతున్నారని, ఇప్పటి వరకు కట్టెల బిల్లులు, గ్యాస్ బిల్లులు ఇవ్వలేదని ఆమె అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సకాలంలో బిల్లులు చెల్లించాలని, గ్యాస్ సిలిండర్‌లు ప్రభుత్వమే సరఫరా చేయాలని జీ.పద్మ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కొర్సా చిలకమ్మ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు నిమ్మల మధు, కార్మికులు చిన్నక్క, కుమారి, సుశ్మిత, చెల్లమ్మ, సీతమ్మ, చిన్నక్క, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో అమ్మవారి దర్శనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో అమ్మవారు ఏడవ రోజు ఐశ్వర్యలక్ష్మీ అలంకారంలో శనివారం భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అష్టోత్తర శతనామావళి, కుంకుమార్చన, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. పర్ణశాలకు వచ్చిన భక్తులు స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే లక్ష్మినగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీకనకదుర్గ అమ్మవారు శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం అన్నపూర్ణ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే నడికుడి గ్రామం వద్ద శ్రీకాళికాదేవీ అమ్మవారి దేవాలయంలో దుమ్ముగూడెంలోని శ్రీసీతా ఆత్మరామచంద్రస్వామి వారి దేవాలయంలో ములకపాడు, చిన్నబండిరేవు తదితర గ్రామాల్లో మండపాల్లో వెలసి ఉన్న అమ్మవార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## వినూత్న రీతిలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ మండల నాయకులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు వినూత్న రీతిలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా స్థానిక మిల్లు సెంటర్‌లో పినపాక నియోజకవర్గం కరపత్రం అందించారు. టిఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుకి ఓటు వేసి రేగా కాంతారావు అని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైద్రాబాద్‌కు చెందిన వై.పావని రూ.1లక్ష విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. శనివారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈమె ముందుగా ఈ విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేదపండితులు దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శాలువాతో సత్కరించి శ్రీస్వామి ప్రసాదం, కళ్యాణ అక్షతలు వితరణ గావించారు.



## ఎన్నికల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**- నిరంతరం అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :** నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం సమీకృత కార్యాలయంలో జిల్లా ఫిర్యాదుల కేంద్రం, ఎంసిఎంసి, మీడియా, సెంటర్‌ను, విజిల్ కంట్రోల్ రూం 1950 సోషల్ మీడియా ఫిర్యాదుల నమోదును కలెక్టర్ అనురాగ్ జయంతి, అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు నిష్పక్షపాతంగా స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణంలో జరగడంలో సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం ఎంసిఎంసి మీడియా సెంటర్ కీలక పాత్ర అన్నారు. ఎన్నికలలో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా మీడియాలో ఫేక్ న్యూస్ ప్రసారమైన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం బాధ్యులు మహమ్మద్ రఫీ,మీడియా సెంటర్ బాధ్యులు డిపిఆర్వో మామిండ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.

## మద్దులపల్లి గ్రంథాలయంలో కంప్యూటర్ ఏర్పాటు

*కామేపల్లి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త):*



కామేపల్లి మండలం మద్దులపల్లి ఎస్సీ కాలనీలోని గ్రంథాలయంలో కంప్యూటర్‌ను ఏర్పాటు చేశారు. ప్రైవేట్ గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న బత్తిని శ్రీనివాస రావు తన తండ్రి జ్ఞాపకార్థం బత్తిని వీరభద్ర మహారాజ్ విజ్ఞాన కేంద్రం పేరిట మినీ గ్రంథాలయంను ఏర్పాటు చేశారు. దానిని విద్యార్థులు ట్యూషన్ సెంటర్‌గా ఉపయోగించు కుంటున్నారు. ఈ నేపథ్యంలో కంప్యూటర్‌ను, ప్రొజెక్టర్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాసరావు మాట్లాడుతూ.... విద్యార్థులు గ్రామాల్లో ఉంటూ చదువులు కొనసాగిస్తున్నారంటే ఐటీ ఫౌండేషన్ అందించే గురుకుల పాఠశాలలకు లేదా నాణ్యమైన విద్యను అందించేందుకు గురుకుల పాఠశాలలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న కార్పొరేట్ పాఠశాలల విద్య ప్రమాణాలు వీరికి అందడం లేదు. కావున ఇలాంటి విద్యార్థుల కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి చిన్న చిన్న గ్రంథాయాలు పునరుద్ధరణ అవసరం ఉందని అన్నారు. దానిని అమలు చేయడం ఉపయోగంలోకి తేవడం అందరి బాధ్యత అని ఆయన అన్నారు.




## ఆళ్లపాడులో సూర్య విక్రమాదిత్య పర్యటన



*బోనకల్, అక్టోబర్ 21, (ప్రభాతవార్త)*

మండలంలోని ఆళ్లపాడులో తెలంగాణ సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య శనివారం పర్యటించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన రెండు దుర్గాదేవి విగ్రహాల వద్ద పూజల్లో పాల్గొన్నారు. అందరూ ఐక్యంగా ఉండాలని, కుల, మత విభేదాలు లేకుండా పండుగలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ డిసిసి కార్యదర్శి పైడిపల్లి కిశోర్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జడ్పిటీసీ మోదుగురు సుధీర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు ఆళ్లపాడు గ్రామశాఖ అధ్యక్షుడు బుంగ రాములు, మండల కమిటీ సభ్యులు పారా వెంకట మోహన్‌రావు, బిసి సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందుల పాపారావు, సీనియర్ నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు, నల్లబోయిన కృష్ణ శ్రీపాటి నాగరాజు, హిమోను, నాగభూషణం, వీరబాబు, రామారావు, వెంకయ్య, నరేష్, గోపి, హరికృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు**



**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు అన్నారు. ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి వారు సమాజానికి అందించిన సేవలు వెలకట్ట లేనివని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం(ఫ్లాగ్ డే) సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో స్మృతి పరేడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, రాజన్న జోన్ డిఐజి, కె.రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ.. పోలీసు అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు. దేశ సరిహద్దుల్లోని అక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవం జరుగుతుందని పేర్కొన్నారు. విధి నిర్వహణ సందర్భంగా ఎన్నో జటిలమైన సవాళ్ళ ఎదురవుతున్న వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 47 మంది పోలీసులు అసాంఘిక శక్తులపై జరిపిన పోరులో ప్రాణత్యాగం చేశారని వివరించారు. పోలీసు అమరవీరుల కుటుంబాల సమస్యలను పరిష్కరిస్తున్నామని, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. శోక్ శాస్త్ర ద్వారా పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించారు. గత 2022 అక్టోబర్ నుండి ఈ సంవత్సరం ఆగస్టు 1 వరకు దేశవ్యాప్తంగా ప్రాణాలర్పించిన 189 మంది పోలీసుల పేర్లను ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ(పరిపాలన) సి.రాజు చదివి వినిపించారు. అమరవీరుల స్మారక స్తూపం వద్ద అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబాలకు చెందిన సభ్యులు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్మృతి పరేడ్‌కు ఆర్ఐ ఎం.సురేష్ కమాండర్‌గా వ్యవహరించారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు చెందిన సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణ (శాంతిభద్రతలు), ఏసీపీలు, నరేందర్, కరుణాకర్‌రావు, జీవన్ రెడ్డి, కాశయ్య, మాధవి, శ్రీనివాస్, విజయకుమార్, ప్రతాప్, సర్వర్, వేణుగోపాల్, ఎస్బిఐ వెంకటేష్ తదితర పోలీస్ అధికారులు, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ప్రదర్శన



*బోనకల్, అక్టోబర్ 21,(ప్రభాతవార్త)*

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో బోనకల్‌లోని షైనీ హైస్కూల్‌లో వారం రోజుల పాటు ప్రాథమిక శిక్షవర్గ (ఐటిసి) జరిగింది. శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో శిక్షార్థులు శారీరక ప్రదర్శనలు చేశారు. అనంతరం జరిగిన సభలో ఆర్ఎస్ఎస్ ఖమ్మం విభాగ సహకార్యవాహ ఫణిభట్ల రాజేశ్వర శాస్త్రి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు శివరాజు శ్రీనివాస్, రాఘవ, పటేల్, రాజేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమ పూజ



*బోనకల్, అక్టోబర్ 21, (ప్రభాతవార్త)*

మండల కేంద్రంలో మెయిన్ సెంటర్ గిరిజన కాలనీలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి ఆవరణలో నవరాత్రుల సందర్భంగా శుక్రవారం సాయంత్రం మహిళా భక్తులు కుంకుమ పూజ నిర్వహించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి వారి ఇంటిలో.. సద్దుల బతుకమ్మ సందండి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఒకనాడు 50సంవత్సరాల క్రితం కరీంనగర్, వరంగల్ జిల్లాలలో వీణవంక సుదాకర్ రెడ్డి, ఊరఫ్ పాడి సుదాకర్‌రెడ్డి అంటేనే పండుగలకు, పబ్బాలకు చుట్టు రెండు వందల గ్రామా లకు ఆతిథ్యం ఇచ్చే సా ంప్రదాయం అది. అలాంటిది. చాలా కాలం తర్వాత ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ అభ్యర్థిగా ఎన్నికల రంగంలో పోటీ చేస్తున్నాడు సద్దుల బతుకమ్మ పండుగకు ఒకరోజు ముందే శనివారం ఆనాడు వీణవంక సుధాకర్‌రెడ్డి నివసించిన ఆ ఇంటి ప్రాంగ ణంలో ఇనాడు కౌశిక్‌రెడ్డి సతీమణి పాడి శాలిని రెడ్డి ఆహ్వానం మేరకు ఎంపిపిలు ముసిపట్ల రేణుక, ఇరుముల్ల రాణి, సరిగొమ్ముల పావని, మున్సిపల్ చైర్మన్ గెండె రాధికలు ప్రత్యేక ఆహ్వానితులుగా హజరైయ్యారు.






# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- సతీసమేతంగా హాజరైన జిల్లా ఎస్పీ వినీత్

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 21 - ప్రభాతవార్త: హేమచంద్రాపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ బతుకమ్మ వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ వినీత్, తన సతీమణి ప్రీతితో కలిసి పాల్గొన్నారు. జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, డీఎస్పీలు రెహమాన్, వెంకటేష్, రాఘవేంద్రరావు, రమణమూర్తి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.





## కలెక్టర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన నాలుగో తరగతి ఉద్యోగులు

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:



విజయదశమి దసరా పండుగను పురస్కరించుకొని నాలుగో తరగతి రెవెన్యూ సిబ్బంది జిల్లా కలెక్టర్ ప్రియాంక అలను శనివారం రాత్రి ఆమె ఛాంబర్‌లో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మొక్కను అందజేశారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాంరవి, మస్తాన్, నరసింహారావు, భరత్, రాధా, తాజుద్దీన్‌లు పాల్గొన్నారు.

## ఐడీవోసీ కార్యాలయంలో స్ట్రాంగ్‌రూం ఏర్పాటు

- ప్రారంభించిన కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:



ఐడీవోసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శాసనసభ ఎన్నికలు నిర్వహణ కేంద్రెన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవరనతన నియమావళి అమలులో ఉందని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా పటిష్ట తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఆ క్రమంలో లభించిన నగదు, విలువైన బహుమతులు తదితర సామాగ్రిని ట్రెజరీ అధికారుల పర్యవేక్షణలో ఉంచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, సహకార అధికారి వెంకటేశ్వర్లు, డీపీఆర్‌వో శ్రీనివాస్, ఏటీవో మీనాక్షి, ఎస్‌టీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ములకలపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని గుండాలపాడు పంచాయతీ పగడాలనగర్ వద్ద శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బూర్గంపహాడ్‌లోని గొల్లబజార్‌కు చెందిన రాసాల పాపారావు(34) మేకపోతుల కొనుగోలు నిమిత్తం ద్విచక్రవాహనంపై పాతగుండాల పాడు వెళ్లి తిరిగి బూర్గంపహాడ్ వెళుతుండగా పగడాలనగర్ వద్ద వాహనం అదుపుతప్పడంతో కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసునమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ నిర్ణయమే శిరోధార్యం

ఎవరు అభ్యర్థిగా ప్రకటించినా గెలుపు కోసం పనిచేస్తాం

ములకలపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మాకు శిరోధార్యమని, ఎవరు అభ్యర్థిగా ప్రకటించినా వారి గెలుపు కోసం అహర్నిశలూ కృషిచేస్తామని యూత్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కోరంపల్లి చెన్నారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ.జహీరుద్దీన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలో ఏ సమావేశమైనా, కార్యక్రమమైనా మండలంలో యువతను కలుపుకుని నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులు ఎవరైనా వారి గెలుపు కోసం పనిచేస్తామని ప్రకటించారు. మండలంలో ప్రారంభమైన ఈ ర్యాలీ కార్యక్రమం ముమ్ముందు రాబోయే రోజుల్లో మిగిలిన నాలుగు మండలాల్లో యువతతో కలిసి కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడి పనిచేస్తామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతీ యూనిట్‌ను నిశిత పరిశీలన చేయాలి: కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త: ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రతీ యూనిట్‌ను నిశిత పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలోని ఈవీఎం వేర్ హౌస్ నుంచి నియోజకవర్గాలకు పంపుతున్న ఈవీఎం, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం ర్యాండమైజేషన్ నిర్వహించి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో ఉన్న 1095 పోలింగ్ కేంద్రాలకు పంపుతున్నట్లు చెప్పారు. ఐదు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల మెటీరియల్ భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో శిరీష పాల్గొన్నారు.



## తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు మార్గదర్శకాలను పాటించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:




శాసనసభ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, డీజీపీ అంజని కుమార్, రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు, ఎంసీఎంసీ నగదు, బంగారం పట్టివేత, సీ విజిల్ యాప్, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. జిల్లా నుంచి కలెక్టర్ ప్రియాంక అల, ఎస్పీ వినీత్, సీజర్ కమిటీ అధికారులు మధుసూధన్ రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా తీసుకున్న చర్యలపై సమాధానం అందించాలని సూచించారు. కలెక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ... ఎన్నికల ప్రవరనతన నియమావళి ఉల్లంఘనపై ప్రజలు 1950 కంట్రోల్ నంబర్‌కు కానీ, సీ విజిల్ యాప్‌కు కానీ ఫిర్యాదు చేయాలని అన్నారు. ఇప్పటి వరకు కంట్రోల్ నంబర్‌కు 698 ఫిర్యాదులు రాగా 697 పరిష్కరించామని, ఒక దరఖాస్తు పెండింగ్‌లో ఉందన్నారు. సీ విజిల్ యాప్‌కు 27 ఫిర్యాదులు రాగా 11 ఫిర్యాదులను ఫిర్యాదుదారులు రద్దు చేసుకోగా 16 ఫిర్యాదులు పరిష్కరించినట్లు చెప్పారు.

## ఛాంపియన్ షిప్ పోటీల్లో విద్యార్థుల హవా

తొర్రూరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త

తెలంగాణ పవర్ ఫిట్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీలలో తమ సత్తా చాటారు తొర్రూరు మండల కేంద్రానికి చెందిన సాయిరాం హైటెక్ మల్టీజిమ్ విద్యార్థులు సబ్ జూనియర్ 65 కేజీల బెంచ్ ప్రెస్ విభాగంలో మహమ్మద్ షోయబ్ అలాగే జూనియర్ విభాగం 75 కేజీల బెంచ్ ప్రెస్‌లో టి రాజు మొదటి స్థానాలలో ఎంపికైనట్లు జిమ్ ట్రైనర్ రావుల వెంకటేష్ తెలిపారు.ఈ పోటీలో ఎంపికైన విద్యార్థులు నవంబర్ 22 నుండి 27 వరకు బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా ట్రైనర్ వెంకటేష్ మాట్లాడుతూ మొదటిసారిగా తొర్రూరు నుండి జాతీయ స్థాయికి ఎంపిక అవ్వడం పట్ల విద్యార్థులను అభినందించారు.ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

# ఆదరించండి... పాలేరులా సేవ చేస్తా

## - మండలంలో ఎమ్మెల్యే విస్తృత ప్రచారం



చుంచుపల్లి, అక్టోబర్ 21 - ప్రభాతవార్త: శనివారం మండలంలోని పెనగడప, అంబేద్కర్, రాంపురం, వనమానగర్‌లో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ అభివృద్ధి కార్యక్రమాన్ని నా హయాంలోనే ఈ ప్రాంతంలో జరిగిందని అన్నారు. ప్రజల శ్రేయస్సే నాకు ముఖ్యమని అన్నారు. ఒక పక్క ప్రజా సంక్షేమం, మరోపక్క అభివృద్ధి బాట ఈ రెండు నా కళ్లలాగా భావించానని, ప్రజల మధ్య నిత్యం ఉంటూ ప్రజా సమస్యల కోసం శ్రమిస్తున్నానని వనమా తెలిపారు. నాకు వెన్నంటి ఉండి నియోజకవర్గ ప్రజలు అనేకసార్లు నన్ను అసెంబ్లీకి పంపారని, మరోసారి సీఎం కేసీఆర్ వద్ద పనిచేసే అవకాశాన్ని వచ్చే అసెంబ్లీ ఎన్నికల ద్వారా నాకు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల చంద్రశేఖర్‌రావు, బదావత్ శాంతి, మండె వీరహన్మంతరావు, భూక్యా రాంబాబు, బత్తుల వీరయ్య, కాసుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## బతుకమ్మ ఘాట్‌ను పరిశీలించిన ఎంపీడీవో

చంద్రుగొండ, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:



మండల కేంద్రమైన చంద్రుగొండలోని గంటే వీరయ్యకుంట వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్‌ను ఎంపీడీవో రేవతి శనివారం పరిశీలించారు. బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా సదుపాయాలను పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్‌లపై చట్టపర చర్యలు

### - జూలూరుపాడు సీఐ శ్రీనివాసరావు

చంద్రుగొండ, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:



సామాజిక మాధ్యమాల్లో రాజకీయ పరంగా వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు, వీడియోలు పోస్టు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని జూలూరుపాడు సీఐ ఎం. శ్రీనివాసరావు హెచ్చరించారు. చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఎన్నికల నియమావళిపై రాజకీయ నాయకులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులను బాధ్యులను చేస్తూ గ్రూప్ అడ్మిన్‌పై 1ఏ కేసు నమోదు చేస్తామని అన్నారు. రాజకీయ నాయకులు సంయమనం పాటించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సై మాచినేని రవి, ఎంపీపీ బానోత్ పార్వతి, వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ, నాయకులు భోజ్యా నాయక్, దారా వెంకటేశ్వరరావు, నల్లమోతు రమణ, కృష్ణారెడ్డి, ఏడుకొండలు, రసూల్, దారం గోవిందరెడ్డి, సూరా వెంకటేశ్వర్లు, భూపతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## చాతకొండ బెటాలియన్‌లో అమరవీరుల దినోత్సవం

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 21 - ప్రభాతవార్త: మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్‌లో అదనపు కమాండెంట్ అంజయ్య ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అసువులు బాసి అమరులు అయిన పోలీసులకు వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమాండెంట్‌లు సీతారాం, నాగేశ్వరరావు, కాళిదాసు, వీరన్న, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, బెటాలియన్‌లో పనిచేసే సిబ్బంది పాల్గొన్నారు.



## బతుకమ్మ ఘాట్‌ను సందర్శించిన ఎస్సై

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీలో ఉన్న బతుకమ్మ ఘాట్ ఏర్పాట్లను ఎస్సై సంతోష్ పరిశీలించారు. అత్యంత వైభవంగా జరిగే ఈ బతుకమ్మ నిమజ్జన కార్యక్రమానికి ప్రతీ సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా పోలీసుల తరపున సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనం నాగేశ్వరరావు, సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్, కోనేరు పూర్ణచందర్‌రావు, అన్వర్‌పాషా, వట్టికొండ సాంబశివరావులు పాల్గొన్నారు.

## అమ్మవారి మంటపలో హోమం పూజ

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 21 - ప్రభాతవార్త: దేవీ నవరాత్రుల్లో భాగంగా అమ్మవారి మంటపంలో శనివారం హోమం పూజ నిర్వహించారు. విజయదుర్గ అమ్మవారి ఆశీసునసలతో ఏ దోషాలు ఉన్నా తొలగి విజయాలు సాధిస్తామని, ఆయురారోగ్యాలతో పసుపు కుంకుమలతో పిల్లా పాపలతో పచ్చగాఉంటామని అందరూ బాగుండాలని అమ్మవారికి పూజలు చేశారు. జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు, సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ దంపతులు, తొగరు శివ, స్వరూప దంపతులు, దుర్గేష్, మహేష్, సంపత్, రఘు, కుమార్, సంతోష్‌కుమార్, సురేష్, వంశీ, మనికిషన్, వరసురజ్, గీరవాణి, శ్రావణ్, నాగ, విశాల్, భానుశ్రీ, ఆనంద్, యూసఫ్, రమేష్, సుందర్, గంగాధర్, సతీష్, శ్రీకాంత్, కృష్ణ, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలపై స్పందించండి

### - సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ రేవతి

చంద్రుగొండ, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:




ప్రజల సమస్యలపై సత్వరమే స్పందించాలని ఎంపీపీ బానోత్ పార్వతి అధికారులకు సూచించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజల సమస్యలు అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజా ప్రతినిధులు చెప్పినా కానీ స్పందించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రేవతి, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ రసూల్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో 20 కుటుంబాలు చేరిక

చంద్రుగొండ, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:



మండలంలోని రేపల్లెవాడ పంచాయతీ శ్రీరాంపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఎంపీపీ బానోత్ పార్వతి, సీనియర్ నాయకుడు భోజ్యా నాయక్‌లు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. కిలారి సుదర్శన్, కన్నమాల కృష్ణయ్య, దాసరి వెంకటేశ్వర్లు, బాబురావు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 21 - ప్రభాతవార్త:



మండలంలోని 30 పోలింగ్ కేంద్రాలకు నియోజకవర్గ నోడల్ అధికారి పీఆర్ డీఈ సత్యనారాయణ, ఎంసీసీ ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో శ్రీనివాస్, మిషన్ భగీరథ ఏఈ వెంకటస్వామిలు శనివారం పరిశీలించారు. సెక్టోరియల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో ఉన్నటువంటి ర్యాంపులు, కరెంట్, ఫర్నీచర్, మరుగుదొడ్లు సరిగా ఉన్నవి అని తనిఖీలు చేశారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



- జిల్లా ఎస్పీ వినీత్



**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 21 – ప్రభాతవార్త:**
పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణ గురించి అహర్నిశలు పోలీసులు కృషి చేస్తున్నారని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగడ్డే సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ పరేడ్ గ్రౌండ్ అమరవీరుల స్మారక స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించి అమరవీరులకు నివాళులర్పించారు. దేశ వ్యాప్తంగా అమరులైన 189 మంది పోలీస్ అమరవీరుల పేర్లను జిల్లా అదనపు ఎస్పీ ఆపరేషన్స్ సాయిమనోహర్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... తీవ్రవాదం, ఉగ్రవాదం లాంటి విచ్ఛిన్నకర శక్తులు, నేరాలకు పాల్పడే అసాంఘిక శక్తులను అరికట్టి ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి అమరుల త్యాగాలే స్ఫూర్తిగా ప్రజాసేవకు అందరూ పునరంకితం కావాలని ఆకాంక్షించారు. అనంతరం పోలీస్ వారి త్యాగాలను స్మరించుకుంటూ పోలీస్ అమరవీరులకు రెండునిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, మణుగూరు డీఎస్పీ రాఘవేం దర్‌రావు, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి,



డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, సైబర్ క్రైమ్స్ డీఎస్పీ కృష్ణయ్య, ఆర్ఐలు రవి, సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, లాల్‌బాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహ వాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## నా ప్రయాణం మంత్రి అజయ్‌తోనే

- యాదృచ్ఛికంగా కలిస్తే రాజకీయం చేయడం తగదు
- గృహప్రవేశంలో తుమ్మలతో కలిసాను
- సోషల్‌మీడియా మాధ్యమాల్లో ప్రసారంపై వివరణ
- గరికపాటి వెంకటేశ్వరరావు

**ఖమ్మం అక్టోబర్ 21, ప్రభాతవార్త :**



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల్లో పోటీచేస్తున్న రాజకీయ పార్టీనేతలు వారి మధ్య పార్టీల భేదాబి ప్రాయాలు వుండ వచ్చేమొ కానీ యాదృచ్ఛికంగా కలిస్తే రాజకీయం చేయడం తగదని ప్రముఖ కాంట్రాక్టర్ గరికపాటి వెంకటేశ్వరరావు అలియాస్ (ఆర్‌టిసి వెంకటేశ్వరరావు) శనివారం వివరణ ఇచ్చారు. ఖమ్మంలో నల్లమోతు వెంకటేశ్వ రరావు ( వెంకట్‌బాబు) గృహప్రవేశానికి వెళ్తే అక్కడవున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులు కలిపి ఫోటోలు తీయించుకొని సోషల్ మీడియా మాధ్యమాల్లో పెట్టడం సరికాదని పేర్కొన్నారు. నాటి తుమ్మలతో తనకున్న సాన్నిహిత్యాన్ని దృష్టిలో పెట్టుకొని పవిత్రమైన పుణ్య కార్యక్రమంలో కలిసిన విషయాన్ని వక్రీకరించి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం మంచి పద్దతి కాదని హితవు పలికారు. వ్యక్తుల మధ్య వున్న సాన్నిహిత్యం మంచితనాన్ని సోషల్ మీడియా ఇలా వాడుకోడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. నా ప్రయాణం రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తోనే ఉంటుం దని ఎప్పటికీ అలానే వుంటా మని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని రాజకీయ కోణంలో చూడకుడా స్నేహపూరిత వాతావరణంలో కలసిన సందర్భాన్ని ఉదహరిస్తు ఖండించారు.

## విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన మహాలక్ష్మిఅమ్మవారు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో ఉన్న బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి అమ్మవారి మండపంలో అమ్మవారు ఏడవ రోజు అయిన శనివారం విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి మండప కమిటీ ఏర్పాటు చేసిన మండప పూల అలంకరణ, అమ్మవారిని కూర్చోబెట్టడానికి ఏర్పాటు చేసిన ఉయ్యాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాగా అర్చకస్వాములు ప్రత్యేక



పూజలు నిర్వహించారు. మండపంలో మహిళా భక్తులకు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాదిమంది భక్తులు, స్థానికులు, భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనార్థం విచ్చేసే భక్తులు అన్నదాన ప్రసాదాన్ని అధిక సంఖ్యలో స్వీకరించారు. ఉత్సవకమిటీ సభ్యులుగా రామా, అశోక్, అరుణ్, రామకృష్ణ, అనిల్, దత్తు, సత్తి, లక్ష్మణ్, సాయి గణేష్, చరణ్ సాయి, చెన్నై చంటి, మణి తదితరులు వ్యవహరించారు.



## ప్రజలందరికీ దుర్గమ్మతల్లి ఆశీస్సులు ఉండాలి

-ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21 ః**
ప్రజలందరికీ శ్రీ దుర్గమ్మతల్లి ఆశీస్సులు ఉండాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్‌లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీదుర్గమ్మతల్లిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా, డెంగీ జ్వరాలపై అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21 ః**



మణుగూరు మండలంలోని బుగ్గ, పెద్దిపల్లి, రేగులగండి గ్రామాల్లో మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఐసీఎంఆర్ బృందం పర్యటించారు. ప్రజల రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. అనంతరం డెంగీ, మలేరియా జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వరసగా 3 రోజుల పాటు ఆయా గ్రామాల్లో పర్యటించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్, మనీష్‌కుమార్, పాడియా భట్, పుష్పరాణి, రాంప్రసాద్, అరుణ్‌బాబు, ఉమేష్, లక్ష్మీ, భవానీ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు దేశ ఔన్నత్యాన్ని తెలియజేస్తాయి

- జిల్లాస్థాయి పాటల పోటీల బహుమతోత్సవ సభలో డీఎస్పీ వెంకటేష్

**పాల్వంచ, అక్టోబర్ 21 – ప్రభాతవార్త:**



సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శన దేశ ఔన్నత్యాన్ని ప్రజల సంస్కృతిని వెల్లడింపజేస్తాయని దేశభక్తిని పెంపొందిస్తాయని పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ అన్నారు. శుక్ర, శనివారం రెండు రోజులు పాల్వంచ పట్టణంలోని నటరాజ్ సెంటర్ వాసవీ బ్యాంక్ వైట్ హాల్‌లో రాజు మ్యూజికల్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి పాటల పోటీల్లో విజేతలకు అభినందన బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ యుగంధర్‌రెడ్డి, డాక్టర్ కిరణ్‌కుమార్, సీఐ కుమార్, వేముల కొండలరావు, సైదులు, సంగీతరావులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో జరిగిన పనులు మరెక్కడా జరగలేదు




-గడచిన 9 ఏళ్ల కాలంలో అభివృద్ధి తప్ప దేని మీదా దృష్టి పెట్టలేదు
-రాజధానిలో కేసీఆర్ ఏ పనులైతే అమలు చేస్తారో అవి ఇక్కడ అమలు చేసాం
-గొంగళిపురుగులా ఉన్న ఖమ్మంను సీతాకోకచిలుకలా మార్చి చూపించా
-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం నగరం 26వ డివిజన్ బ్రాహ్మణ బజార్ నందు సర్వదేవభట్ల అనంతరామం ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో జరిగిన పనులు మరేక్కడా జరగలేదని, గడచిన 9 ఏళ్ల కాలంలో అభివృద్ధి తప్ప దేని మీద దృష్టి పెట్టలేదన్నారు. చేసిన పనులన్నీ మీ స్వీయ అనుభవంలో ఉన్నాయని, హైదరాబాద్‌లో కేసీఆర్ ఏ పనులైతే అమలు చేస్తారో అవి ఇక్కడ అమలు చేస్తున్నామన్నారు. ఉదాహరణకు హైదరాబాద్‌లో వీడీఎఫ్ టెక్నాలజీతో వేసిన సీసీ రోడ్స్‌ను ఖమ్మం కార్పొరేషన్ వ్యాప్తంగా వేశామని వివరించారు. రాజకీయాలలో ఎలాంటి స్వార్థం లేకుండా నా ఖమ్మం అన్న భావనతో గొంగళిపురుగులా ఉన్న ఖమ్మంను సీతాకొకచిలుకలా మార్చి చూపించామన్నారు. గురువర్యులు అవధానుల ప్రసాద్ అవదాని ఆశీస్సులతో నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా విజయాన్ని సాధించానని, వారి లేని లోటు తెలుస్తుందని, వారి శిష్యులు ఆ బాధ్యత తీసుకొని నా విజయానికి కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో మన బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, డిప్యూటీ మేయర్



ఫాతిమా జోహార ముక్తార్, పురోహిత సంఘం గౌరవాధ్యక్షుడు దుర్గాప్రసాద్ శర్మ, వైదిక సంఘం కార్యదర్శి జగన్నాథ్ శర్మ, సతీష్ శర్మ, నాయకులు పగడాల నాగరాజు, పునుకొల్లు రాంబ్రహ్మం, గౌతం బాబా, ఆసిఫ్ అహ్మద్, దోకుపర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్న పువ్వాడ సతీమణి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి పువ్వాడ అజయ్‌కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తూ గెలుపే లక్ష్యంగా ఖమ్మం నగరంలోని శనివారం 55వ డివిజన్‌లో డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ ఆధ్వర్యంలో మంత్రి సతీమణి పువ్వాడ వసంత లక్ష్మీ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుడా డైరెక్టర్, నగర మహిళా కమిటీ ఇన్చార్జ్ కోల్లు పద్మ, నగర పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ షకీనా తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన తాళ్లూరి జీవనకుమార్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ స్టేట్ జనరల్ సెక్రటరీ, ఖమ్మం కమ్మ మహాజన సంఘం జిల్లా సెక్రటరీ తాళ్లూరి జీవన కుమార్ శనివారం రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పవ్వాడ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డీసీసీబీ చైర్మన్ బత్తుల మురళీ, గొల్లపూడి హరికృష్ణ, పగడాల నాగరాజు తదితరులు జీవన్ కుమార్‌కు అభినందనలు తెలిపారు.

## ప్రియదర్శినిలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు





ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 21, ప్రభాతవార్త :
ప్రియదర్శిని ఇంజనీరింగ్ మహిళలు కళాశాలలో మహిళా అద్యాపకులు, విద్యార్ధినీలు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలతో సందడి చేశారు. మొదటిగా ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ డా॥ కాటేపల్లి నవీన్‌బాబు బతుకమ్మలకు పూజ చేసి ప్రారంభించారు. బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన పంగుడ అని, తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా॥ బి గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగా ధిపతులు ఐ నర్సింహారావు, డి రమేష్, జి కుమారస్వామి, డా॥ పి విజయలక్ష్మీ, బీసీఎ ఇన్‌చార్జీ హరికృష్ణ, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్ధినీలు పాల్గొన్నారు.



## తిరిగి గులాబీ గూటికి చేరిన సుబ్బారావు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం నగరం 31వ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెల్లంపల్లి వెంకట సుబ్బారావు మళ్ళీ గులాబీ గూటికి చేరుకున్నారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో సుబ్బారావు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు బలవంతంగా ఇళ్ళలోకి వచ్చి కండువాలు, శాలువాలు కప్పి సోషల్ మీడియాలో వైరల్ చేయడాన్ని సుబ్బారావు ఆక్షేపించారు. తాను ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీ నాయకుడినిగానే ఉంటానని, మరే ఇతర పార్టీలకు వెళ్లాల్సిన అంత అవసరం రాలేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గాల సమన్వయకర్త ఆర్‌జేసీ కృష్ణ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, దోకుపర్తి సుబ్బారావు, ఎపురి రాధిక, గజ్జెల కృష్ణ, శోభా, ప్రణతి, సిరి పాల్గొన్నారు.

## మహాసేన ఎన్నికల్లో పోటీచేయడానికి సన్నద్ధం

- జిల్లా అధ్యక్షుడు సంజీవరావు

రఘునాథపాలెం అక్టోబర్ 21, ప్రభాతవార్త :



జిల్లాలో అత్యధిక ఓట్లు కలిగిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ మహాసేన ఆధ్వర్యంలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో మహాసేన పోటీచేయడానికి సన్నద్ధం అవుతున్నా మని రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన జిల్లా అధ్యక్షులు మందా సంజీవరావు తెలిపారు. శనివారం ఈమేరకు పత్రికల్లో విడుదల చేసిన ప్రకటనలో అధిక ఓటు బ్యాంక్ వున్న పాలేరు నియోజకవర్గంలో పోటీచేమనున్నట్లు ప్రకటించారు. పాస్టర్స్ పెలోషిప్ పేరిట తన పోటీకి సహకరించాలని ఎస్, ఎస్‌టి, బిసి, మైనారిటీ ఓటర్లను అభ్యర్థిస్తు నవంబర్ లో జరిగే ఎన్నికల్లో నిలబడతానని వివరించారు.

## దేవి నవరాత్రుల్లో కుంకుమపూజలు

- కొప్పవరపు జ్యోతి సారధ్యంలో అభిషేకాలు

ఖమ్మం అక్టోబర్ 21, ప్రభాతవార్త :





దేవి నవరాత్రులను పురస్కరించుకొని శనివారం రాత్రి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం నగరానికి చెందిన కొప్పవరపు జ్యోతి ఆధ్వర్యంలో హైదరాబాదు వాస్తవ్యులు రామచంద్రసాయి మహాసంకల్పంతో కోటి పార్థివ శివలింగాల అభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు టిఎన్‌జివో (ఇ) కాలనీలో శ్రీభ్రమరాంభికా సమేత అమరిలింగేశ్వర స్వామి, శ్రీగణపతి సహిత, శ్రీ సీతారామ చంద్రస్వామి, శ్రీ జ్ఞానసరస్వతి ఆలయంలో పరమ పవిత్రమైన పూజలు అభిషేకాలు చేశారు. మహిమాన్వితమైన ఈశ్వర సేవా భాగ్యం తమ మిత్ర మండలికి దక్కాలనే ఆశయంతో శ్రీశ్రీశ్రీ విజయానంద గురు సేవా సమితి వారి సౌజన్యంతో ఈ నెల 30వ తేదీ వరకు జరగనున్నాయి. దీనిలో భాగంగా కాశీలో జరిగే కోటి పార్థివ శివలింగాల అభిషేకం స్వహస్తాలతో తయారుగావించిన వాటిని కూడా అందించాలనే తపనతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నెల 19వ తేదీ నుంచి ప్రారంభించిన ఈ మహాసంకల్పం పదిరోజుల పాటు నిత్యం రోజువారీ కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కోలా నిర్మల, నీలిమ, ఉష, చిట్టెమ్మ, రజని, జ్యోతి, తుమ్మల ధీరజ్‌రఘురామ్ చిన్నారులు పాల్గొన్నారు.




# అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం

## -మాజీ ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21 :*

అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని, అన్ని ఫలాలు అందుతాయని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం కూనవరం గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డును ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**శరన్నవరాత్రి పూజలు:** మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ గ్రామంలో శ్రీకనకదుర్గ అమ్మవారి పంచమ నవరాత్రి మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21 :*



మణుగూరు మండలం విప్పల సింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ నాయకురాలు చెరుకు సుధారాణి అనారోగ్యంతో మరణించడంతో శనివారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ముత్యం బాబు, బొలిశెట్టి నవీన్, రమేష్, వెన్న అశోక్, జి.రమేష్, వట్టం రాంబాబు, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ బహుమతులు ప్రధానం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21 :*



మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్‌లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేసినట్లు శనివారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూర్ణచందర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, కృష్ణమోహన్, శ్రీనివాస్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ సందర్భంగా అన్నదానం

*అశ్వాపురం,అక్టోబర్21,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని మిట్టగూడెం పంచాయతీలోని పాయం మంగయ్య గుంపులో బతుకమ్మ పండుగ సందర్భంగా శనివారం బతుకమ్మ కమిటి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు హాజరయ్యారు.గత శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన వేడుకలు ఎనిమిదిరోజుల పాటు ఒక్కోరోజు ఒక్కో పేరుతో బతుకమ్మలను పేర్చి వేడుకలు నిర్వహించారు. ఆదివారం మండలవ్యాప్తంగా మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.అన్నదాన కార్యక్రమంలో మిట్టగూడెం సర్పంచ్ పర్శిక రాజమ్మ,కమిటిసభ్యులు గురుకృష్ణ, వెంకటేశ్వర్లు, సీ ఎస్ రావు,టివిఎల్ నర్సయ్య,బత్తుల శ్రీనివాస్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## కొమ్ముగూడెంలో ఇంటింటా బీజేపీ కార్యక్రమం

*అశ్వాపురం,అక్టోబర్21,ప్రభాతవార్త.*



పినపాక నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే ఆశావహులు భుక్యా తారప్రసాద్ శనివారం తుర్రంవారిగూడెం పంచాయతీలోని కొమ్ముగూడెం గ్రామంలో ఇంటింటా బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలుసమస్యలు తార ప్రసాద్‌కు తెలిపారు. గ్రామంలో సరైన రోడ్ల సదుపాయంలేదని, డ్రైనేజీ వ్యవస్థ లేదని, డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు కాలేదని, పోడు పట్టాల సమస్య వుందని, ప్రాథమిక పాఠశాల వర్షానికి కురుస్తుందని, అంగన్‌వాడీ కేంద్రం నట్టేట మునుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తార ప్రసాద్ మాట్లాడుతూ బీజేపీని గెలిపిస్తే కొమ్ముగూడెంను దత్తత తీసుకొని అభివృద్ది చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూనెం సోమరాజు, పొదెం లక్ష్మయ్య, కుంజా శ్రీను, వజ్జ ప్రసాద్, మహేష్, సోడె నవీన్, సోడె కోటమ్మ, కురసం రమణ, ముత్యాల జానకమ్మ, కురసం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### - వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం

*రఘునాథపల్లి, అక్టోబరు 21 (ప్రభాతవార్త) :*



సమాజంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసులు మాత్రమేనని, దేశ రక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం అన్నారు. శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ సందర్భంగా రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డీసీపీ సీతారాం మాట్లాడుతూ దేశరక్షణలో అమరులైన పోలీసు కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పోలీసులు విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ సుందరగిరి శ్రీనివాసరావు, వర్ధన్నపేట ఏసీపీ డి.రఘుచందర, సీఐలు ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సాయిరమణ, నట్లరాజు, ఎస్ఐలు చాగర్లరఘుపతి, వినయ్‌కుమార్, ప్రవీణ్, శ్రీకాంత్, బండి హరికృష్ణ, పోలీసు సిబ్బంది యుగంధర్, వీరన్న, రాజు, నవీన్, నాగరాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ల సత్వర అమలుకు బతుకమ్మ ఆడుదాం

### -ఐద్వా జిల్లా కార్యదర్శి షబానా

*జఫర్‌గఢ్, అక్టోబరు 21 (ప్రభాతవార్త) :*



తమ్మడపల్లి జి గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తీరొక్క రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి ఆటపాట, కోలాటంతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి షబానా మాట్లాడుతూ బతుకమ్మ గొప్పతనాన్ని వివరించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడంతోపాటు మహిళలకు తగిన గౌరవం కల్పించాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకపడ్డాయని విమర్శించారు. అందుకు ఉదామరణ మణిపూర్ ఘటన అని, మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటాలు అవసరమన్నారు. తరుచుగా మహిళలపై జరుగుతున్న హింసను దాడులను అరికట్టేందుకు నిరంతరం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం అలుపులేనిపోరాటం చేస్తున్నదన్నారు. ఐద్వా సంఘం తరుపున జిల్లా ప్రజలందరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గుండెబోయిన రోజ, చొప్పరి వెంకటమ్మ, నక్క అనూష, గుర్రపు శృతి, రావర్తి రజిత, రావర్తి నీలమ్మ, రావర్తి లక్ష్మీ, ఉప్పునూతుల ఎల్లమ్మ, పుషమ్మ, ఎల్లమ్మ, సంపూర్ణ, పిచ్చమ్మ, రజిత, శారద, రజని తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కొమ్మూరి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, అక్టోబరు 21 (ప్రభాతవార్త) :*



ఇటీవల అనారోగ్యంతో నాగిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన మంతపురి ప్రభాకర్ మరణించగా వారి కుటుంబాన్ని శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం రూ.20వేలు ఆర్థికసాయం అందించారు. కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, బచ్చన్నపేట ఎంపీటీసీ నల్లగొని బాలకిషన్, దిడిగ రమేష్, మోహన్‌రెడ్డి, నాగిరెడ్డిపల్లి నాయకులు శ్రీనివాస్, కుక్కల రాములు, ప్రభాకర్, మంతపురి సుధాకర్, బాలయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలే ఊపిరిగా ప్రజా సమస్యలే తన ఎజెండా





*నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

గ్రామస్థాయి నుండి రాష్ట్ర కమిటీకి ఏక గ్రీవ ఎన్నిక మారు మూల ఏజెన్సీ మండలంలో అతి చిన్న వయసులోనే 10వ తరగతి చదువుతున్న క్రమంలో ఉద్యమాలకు ఆకర్షితుడై గ్రామస్థాయి సామాన్య కార్యకర్త నుండి పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన వాంకుడోత్ అజయ్ ఆలియాస్ ( బీకోజీ ) ఎదగడంతో తన అణువణువు ఉద్యమాలే ఊపిరిగా ప్రజా సమస్యలే ఎజెండాగా ఎంచుకొని ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలతో ఎన్ని నిర్భంధాలు ఎదురైనా విశ్రమించకుండా 1999 నుండి ఇప్పటి వరకు 25 సంవత్సరాలుగా సుధీర్ఘ పోరాటాలతో ఎన్నో సార్లు జైలు జీవితం అనుభవించి తిరిగి ప్రజాపోరాటాలలో తన చురుకైన పాత్ర పోషించి గ్రామస్థాయి నుండి ప్రారంభమై డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదిగితన పోరాటాలు కొనసాగిస్తున్నాడు.

గుండాల, అక్టోబరు 21 ప్రభాతవార్త : అతి చిన్న వయసులో ఉద్యమాలకు ఆకర్షితుడై మండల కేంద్రానికి చెందిన వాంకుడోత్ అజయ్ ( భీకోజీ ) ప్రజా పోరాటాలతో 1999 నుండి 2004 వరకు సిపియుఎస్ఐ ( డిబిఎస్వి ) ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యునిస్టు పార్టీ (దళిత బహుజన శ్రామిక విముక్తి) పార్టీలో చురుకుగా పనిచేసి ఉద్యమాలే ఊపిరిగా ఎన్ని నిర్భంధాలు ఎదురైనా అనేక పర్యాయాలు జైలుజీవితాన్ని అనుభవించి సమసమాజ స్థాపనకై ముందుకు సాగాడు. 2005 నుండి 2007 వరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యావాలంటీరుగా పనిచేసి 2007 నుండి 2022 వరకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీలో తన చురుకైన పాత్ర పోషించాడు. ఇదే క్రమంలో 2013లో ఎన్డి రెండు వర్గాలుగా పార్టీ చీలిన క్రమంలో రాయల వర్గంలో పనిచేసాడు. పార్టీ ఇల్లెందు మండలంలో పనిచేయాలని బాధ్యతలు అప్ప జెప్పగా 2007 నుండి 2022 వరకు తనవంతు పాత్ర పోషించాడు. అనంతరం పార్టీలో సిద్ధాంత వైరుద్యాల నేపథ్యంలో సిపిఐ ( ఎంఎల్ ) ప్రజాపందా పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు పార్టీలో పనిచేస్తూ పార్టీ జిల్లా కమిటి సభ్యుడిగా చురుకుగా పనిచేస్తున్నాడు. ఈ నెల 12, 13 తేదీల్లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పివైఎల్ రాష్ట్ర మహాసభల అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా వాంకుడోత్ అజయ్ ప్రభాతవార్తతో శనివారం మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలో చేసిన తీర్మానాలు నిరుద్యోగులకు మెగా డిఎస్సీ, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1.80 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ క్యాలెండర్ విడుదల, నిరుద్యోగ భృతి, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, మెరుగైన వైద్యం, కార్పోరేట్ అసుపత్రుల్లో దోపిడీ అరికట్టడం, సీజనల్ వ్యాధులపట్ల ముందస్తు చర్యలు, ప్రవళిక కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా 25 లక్షలు ప్రభుత్వం ఇచ్చేంత వరకు వరకు పాలక ప్రభుత్వాలతో రాజీలేని పోరాటాలు చేస్తామని యువతకు ఈ అంశాలపై అవగామన కల్పించి పార్టీల కతీతంగా అందరిని ఏకం చేసి ముందుకు సాగడమే తన ముందు ఉన్న లక్ష్యమన్నారు. పార్టీ ఇచ్చిన ఈ అవకాశాన్ని నా పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పోరాటాలతో ముందుకు సాగుతానన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు వృథా కావు

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

*చందుర్తి, ప్రభాతవార్త:*

పోలీసు అమరవీరుల త్యాగాలు ఏనాటికి వృథా కావని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో అమరవీరుల స్మారక స్థూపం వద్ద శనివారం జిల్లా యంత్రాంగం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్పూర్తిగా నిలుస్తుందని అన్నారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీసు వ్యవస్థని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతోపాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రజల ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతీ సందర్భాల్లోనూ పోలీసు వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందని అన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 21 నుంచి 31 వరకు జాతీయ ఐక్యత కోసం ప్రజలకు పోలీసులు మరింత చేరవయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇది అభినందనీయమని కలెక్టర్ అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ అక్టోబర్ 21, 1959 సంవత్సరంలో సిఆర్‌పిఎఫ్ ఎస్ఐ కరమ్ సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు కలిసి లడక్ ప్రాంతంలో హ్యాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా, చైనా ఆర్మీ మన వారిపై దాడి చేసి, 10మందిని హత మార్చిందని అన్నారు. అప్పటి నుంచి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతీ ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా ప్రభుత్వంపాటిస్తుందని అన్నారు. పోలీసు



అమరవీరుల సంస్మరణ దినోత్సవను పోలీస్ ఫ్లాగ్ డేగా జరుపుకుంటున్నామని, పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతీ ఒక్కరికి చేరుతుందని, ఈ సమాజం కోరుకునేది శాంతి, స్థిరత్వం, అభివృద్ధి, పోలీసు శాఖ వారి త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుంచి, సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో, సేవాతాత్పరతతో పని చేస్తుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసు త్యాగాలు వెలకట్టలేనివని, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ క్రమం తప్పకుండా ప్రతీ ఏటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డే ఘనంగా నిర్వహిస్తోందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికకి పైగా పోలీసులు అసువులు బాసారని అన్నారు. వారి త్యాగ ఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని అన్నారు. పోలీసుల త్యాగ నీరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అమరులైన కుటంబాలకు సంబంధించిన కుటుంబ సభ్యులు హాజరై నివాళి అర్పించారు. కలెక్టర్, ఎస్పీలు త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు, వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. అసాంఘిక శక్తులతో పోరాడుతూ, కార్య నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పేరు పేరునా నివాళి అర్పిస్తూ, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సంక్షేమం చూడటం, వారికి ఆర్థిక పరమైన ప్రయోజనాలను పూర్తి స్థాయిలో అందజేసి, వారికి మానసిక బలం చేకూర్చడమే పోలీసు అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి, తామరగి మనకు, మన సమాజానికి శాంతి స్థిరత్వాన్ని అభివృద్ధిని అందించిన మన సోదరులకు మరోమారు అమరీరులు అయిన పోలీసు త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుంచి సర్దార్ వల్లా భాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31వ తేదీ జాతీయ ఐక్యత దినోత్సవం వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలోఅదనపు ఎస్పీచంద్రయ్య, డీఎస్పీ లు నాగేంద్ర చారి, రవి కుమార్‌పాల్గొన్నారు.




## కార్యకర్తలు యుద్ధ సైనికుల్లా పనిచేయాలి



*మరిపెడ, అక్టోబర్21, ప్రభాతవార్త*

త్వరలో జరుగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఓ సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె తాజుద్దిన్ అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని పలు వార్డుల్లో కరపత్రాలు పంచుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమన్నారు. పార్టీ కార్యకర్తల్లో చిన్నచిన్న మనస్పర్ధలు ఉంటే పక్కకు పెట్టి కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట అని దానిని బద్దలు కొట్టడం ఎవరి తరం కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, అజీజ్, భాష, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా

*మరిపెడ, అక్టోబర్21, ప్రభాతవార్త*

మరిపెడ మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 27న ఉన్నందున ఈ సమావేశాన్ని ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా వేస్తున్నట్లు ఎంపిడివో దన్‌సింగ్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యుల్ ప్రకటించినందున ఎన్నికల కోడ్ అమల్లో ఉందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తదుపరి మండల సర్వసభ్య సమావేశం ఎప్పుడు నిర్వహించేది తేదిని ప్రకటిస్తామన్నారు.

## సద్దుల బతుకమ్మ సంబరాలకు పకడ్బందీ ఏర్పాట్లు



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్21, ప్రభాతవార్త*

నేడు జరుగబోయే సద్దుల బతుకమ్మ సంబరాలకు జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం సంబందిత ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయన వెంట గద్దె రవి ఉన్నారు.

## సిజర్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో నగదు సీజ్

*మహబూబాబాద్, అక్టోబర్21, ప్రభాతవార్త*

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటివరకు 7గురి నుండి మొత్తం 11.3లక్షలు స్వాదీనం చేసుకోవడం జరిగిందని సీజర్ డిస్పోజల్ కమిటీ జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ నియోజకవర్గంలో ముగ్గురు వ్యక్తుల నుండి రూ.6.35లక్షలు, డోర్నకల్ నియోజకవర్గంలో నలుగురు వ్యక్తుల నుండి రూ.4.68లక్షలను సీజ్ చేయడం జరిగిందన్నారు. వీటిలో మొత్తం మహబూబాబాద్ నుండి రూ.5.5లక్షలు, డోర్నకల్ నుండి 1లక్ష విడుదల చేయుటకు కమిటీ నిర్ణయించిందని తెలిపారు. మిగిలిన కేసులను కూడా సత్వరమే పరిశీలించి విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిబందనల మేరకు ఎవరు కూడా రూ.50వేలకు మించి నగదు, రూ.10వేలకు మించి వస్తుసామాగ్రి తీసుకెళ్లరాదని అలా తీసుకెళ్లాల్సి వస్తే తగిన ఆధారాలతో తీసుకెళ్లాలని తెలిపారు. సీజ్‌చేసిన వస్తువులు, నగదు విషయంలో తమ అభ్యర్ధనలను తగిన ఆధారాలతో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి నెంబర్:9100115688ను సంప్రదించాలని తెలిపారు.

## బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న నాగమణి



దమ్మపేట, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ముష్టిబండ గ్రామం వద్ద వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం జరిగిన వేడుకలో టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి పాల్గొన్నారు. ప్రాంగణంలో జరిగిన బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రావు గంగాధర్, కూకులకుంట్ల నాగబాబు, ఎస్కె షుకూర్, గడ్డం సాయి తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో వైభవంగా బతుకమ్మ వేడుకలు



కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:
తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలను కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో వైభవంగా శనివారం



నిర్వహిస్తున్నారు.వేడుకలను పురస్కరించుకుని తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల వద్ద ఆడబిడ్డలు ఆట పాటలతో సందడిగా గడుపుతున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ జాటోత్ జాయి లూసీ, పీఏసీఎస్ అధ్యక్షుడు తీర్ధాల చిదంబరరావును భక్తులు,ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్తులు శాలువా కప్పిపూలమాలతో ఘనంగా సత్కరించారు.బతుకమ్మ వేడుకలతోగ్రామంలో కోలాహలంతోపాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

## రైసుమిల్లర్ల దందాపై విచారణ జరపాలి

## తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు రవి

కొత్తగూడ అక్టోబర్ 21 ప్రభాతవార్త
ఏజెన్సీ రైస్ మిల్లుల్లో దందా కొనసాగిస్తున్న అక్రమార్కుల పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా శనివారం కొత్తగూడలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో రైతుల వద్ద నుండి రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయ్ శాఖ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని మార్పిడి నిమిత్తం స్థానిక ఓ ట్రేడింగ్ కంపెనీకి ప్రభుత్వం 54 కన్సల్టెంట్స్ పపింణీ చేస్తే ఏడాది కాలంలో తిరిగి ప్రభుత్వానికి చెల్లించింది 15 ఏసికేలు మాత్రమేనని, మిగిలిన 39 ఏసికేలకు గాను 42,120 బస్తాల ధాన్యం మిల్లర్ వద్ద నిల్వఉండాలని కాని వారి వద్ద అంత పెద్దమొత్తంలో భౌతికంగా కనిపించవని, ప్రభుత్వ లెక్కల్లో కాగితాల్లో మాత్రం నిల్వ ఉన్నట్లు మోసపూరిత రాతలు ఉంటాయని అన్నారు. పొగుళ్ళపల్లికి చెందిన మరో మిల్లర్‌కు 35 కన్సల్టెంట్స్ పంపిణీ చేస్తే ఇప్పటివరకు ప్రభుత్వానికి 7 ఏసికేలు మాత్రమే అందజేసారని మిగతా నిల్వ ఉండాల్సిన బస్తాలకు సంబంధించి కాకిలెక్కల్లో అంత మొత్తంలో ఉన్నట్లు చూపిస్తారని ఆరోపించారు. ఇదే కోవలో సాదిరెడ్డిపల్లి, లడాయిగడ్డ ప్రాంతాలకు చెందిన కొన్ని రైసుమిల్లుల్లో కూడా దందా కొనసాగుతున్నదని ఆరోపించారు. అధికారుల కనుసన్నల్లోనే రైసుమిల్లర్లు తమ దందాను యధేచ్ఛగా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ధృష్టి సారించి సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆగబోయిన రవి డిమాండ్ చేసారు.

## శ్రీ వారాహి దేవి అలంకరణలో అమ్మవారు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:



అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 48వ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. 7వ రోజు ఉత్సవాలలో భాగంగాఅమ్మవారు శనివారం భక్తులకు శ్రీ వారాహీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా గుర్రాలచెరువు గ్రామ సమీపంలో వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ ఆలయం వద్ద, రామాలయం వద్ద, వేదాంతపురం అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవాలయంలో పలు రూపాల్లో అమ్మవార్లు దర్శనమివ్వగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం బతుకమ్మ ఆట పాటలతో మహిళలు అలరించారు.

## ప్రజాపంధా ఆధ్వర్యంలో నిరసన సభ



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:
పాలస్తీనాపై ఇంజ్రాయల్ దాడిని ఖండిస్తూ మండల పరిధిలోని దిబ్బగూడెం గ్రామంలో సిపిఐఎంఎల్ ప్రజాపంధా ఆధ్వర్యంలో నిరసన సభ నిర్వహించారు. శనివారం జరిగిన ఈ సభలో నాయకులు జి ప్రబాకర్ మాట్లాడుతూ జనావాసాలపై ఆసుపత్రులపై ఆకాశ యుద్దాన్ని జరిపి అక్కడ ప్రజల ప్రాణాలను హరించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాయం పోతురాజు, సున్నం దుర్గారావు, శ్రీను, కుంజా లక్ష్మి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:
దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం పట్టణంలోని మద్దిరావమ్మ గుడి సెంటర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మెచ్చాకు మహిళలు పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కాగా కమిటీ సభ్యులు మెచ్చాను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీకి ఓటు వేయాలని ప్రచారం

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అల్లిగూడెం, మోడల్‌కాలనీల్లో గడప గడపకు బిఎస్పీ ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఎమ్మెల్యే అభ్యర్థి మడకం ప్రసాద్ దొర శనివారం ప్రచారాన్ని నిర్వహించారు. రానున్న నవంబర్ 30 ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ బలపర్చిన వారికే అత్యధిక మెజార్టీతో ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొడిలి వెంకటేశ్వరావు, రాజా, గొల్లమండల పెంటయ్య, శివ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## పేటలో పోలీస్ అమర వీరుల దినోత్సవం



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:
పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అమరులకు ఘన నివాళులు అర్పించారు. స్థానిక పోలీస స్టేషన్ వద్ద సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమరులను స్మరించుకుంటూ నివాళి అర్పించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎంతో మంది పోలీస్‌లు తమ ప్రాణాలను కోల్పోవడం జరిగిందని ఈ సందర్భంగా వారి వారి కుటుంబాలకు తమ సానుభూతిని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీస్ అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీకాంత్,శివరామకృష్ణ, దమ్మపేట ఎస్ఐ సందీప్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలు కుటుంబాలు చేరిక



దమ్మపేట, ప్రభాతవార్త:
అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో టిడిపికి చెందిన పలు కుటుంబాలు శనివారం బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. మండలంలోని మెచ్చా స్వగ్రామమైన తాటిసుబ్బన్నగూడెంలో అశ్వారావుపేట మండలానికి చెందిన పలువురు మెచ్చా సమక్షంలో పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నాయకులు వెంకన్న, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టు వద్ద సిఆర్‌పిఎఫ్ బలగాలతో బందోబస్తు

అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 21ప్రభాతవార్త:




స్థానిక ఆంధ్రా తెలంగాణ సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సిఆర్‌పిఎఫ్ బలగాలతో ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సిఐ కరుణాకర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట సరిహద్దులో ఉన్న నేపథ్యంలో పోలీస్ చెక్‌పోస్టు వద్ద అధికారుల ఆదేశాలతో ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలకుండా ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## జోరుగా సాగుతున్న తనిఖీలు

కేసముద్రం రూరల్, అక్టోబర్21, ప్రభాతవార్త
రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం మండలంలోని కోరుకొండపల్లి చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీలు చేశారు. ప్రైవేట్ వాహనాలతో పాటు ప్రభుత్వ ఆర్టీసి బస్సులలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆర్అండ్‌బి ఏఈఈ శివకుమార్, ఎస్సై మధుబాబు, ఏఆర్ ఎస్సై పూర్ణచందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదానం

**కారేపల్లి, అక్టోబర్ 21, (ప్రభాతవార్త) :**
అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని కారేపల్లి ఎస్సీ రామారావు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదపోయిన ఉమాశంకర్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్ సమీపంలో శ్రీనివాస్ బుక్ స్టాల్, ఫ్యాన్సీ నిర్వాహకులు పిల్లి వెంకటేశ్వర్లు దంపతులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం పలువురు దాతల సహకారంతో మహా అన్నదాన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వారు మాట్లాడుతూ... అనాధిగా వస్తున్న ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తూ సనాతన ధర్మాలను పాటిస్తూ సమాజ ఔన్నత్యాన్ని నిలబెట్టాలని కోరారు. సమాజ



సేవలో భాగంగా ప్రతి ఒక్కరూ తమకున్న దానిలో కొంత సహాయం చేస్తూ సమాజాభివృద్దిక తమ బాధ్యతలను నెరవేర్చాలన్నారు. మానవతా విలువలను కాపాడుకుంటూ సమాజ ఉన్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, సంత చైర్మన్



అడ్డగొడ ఐలయ్య, నాయకులు అజ్మీర వీరన్న, ఆదెర్ల రాములు, దిశ కమిటీ సభ్యులు సర్పంచ్ బానోత్ కుమార్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా రాంకిశోర్‌నాయక్, యువజన నాయకులు బానోత్ కోటి, భూక్యా రాంకి, గ్రామ శాఖలు అంగోత్ మత్రు, వాంకుడోత్ కరణ్‌సింగ్, భక్త మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా అసెంబ్లీ సీటు కాంగ్రేస్ అభ్యర్ధికి అధిష్టానం కేటాయించాలి

## నియోజకవర్గ అన్ని మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు

**వైరా రూరల్, ,(ప్రభాతవార్త):**
రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టీ అభ్యర్ధికి అధిష్టానం సీటు కేటాయించాలని పొత్తుల వంకతో వైరా సీటును వామపక్షాలకు కేటాయించాలని అధిష్టానం ఆలోచనలో ఉన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, రాష్ట్ర మహిళా కాంగ్రేస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, వైరా నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు సున్నా కృష్ణయ్య, ఏన్కూరు కాంగ్రేస్ పార్టీ నాయకులు ఉప్పెర్ల ఆనందప్రసాద్, కారేపల్లి కాంగ్రేస్ పార్టీ నాయకులు ధరావత్ భద్రునాయక్ తదితరులు వైరా మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. వైరా నియోజకవర్గంలో గత 15 సంవత్సరాల నుండి కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని,



2014, 2018 సంవత్సరంలో పొత్తుల్లో భాగంగా వైరా సీటును సిపిఐకు కేటాయించడం జరిగిందని, మళ్లీ ఈసారి వైరా నియోజకవర్గంలో పొత్తుల్లో భాగంగా సీటును సిపిఎంకు కేటాయిస్తున్నానని ప్రచార మాద్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతుందని, దీనివలన కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు నిరుత్సాహంతో ఉన్నారని, ఎట్టి పరిస్థితుల్లో వైరా కాంగ్రేస్ పార్టీ సీటు కాంగ్రేస్ అభ్యర్ధికి ఇవ్వాలని, ఇస్తే అత్యధిక మెజార్టీతో సీటును గెలిపిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల రాముడు, నంద్రు నాగరాజు, స్నానాల లక్ష్మీపురం ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, గడ్డం వెంకటేశ్వర్లు, అంజన్‌కుమార్ యాదవ్, పానెం భాస్కర్, గుడిమల్ల రత్తయ్య, గుత్తికొండ వీరబాబు, తేజావత్ రామకృష్ణ, వెంపటి రంగారావు, యామాల భాస్కర్, అంబడిపూడి రామకృష్ణ, యామాల కిరణ్, దగ్గుపాటి రవి, కంభంపాటి సత్యనారాయణ, రాజేష్‌నాయక్, సైదులునాయక్, నవీన్‌రాథోడ్, బండ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రునికి సర్వాభరణాలు

**కురవి, అక్టోబర్21, (ప్రభాతవార్త)**





భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారికి మహబూబాద్‌కు చెందిన బొల్లం కుటుంబీకులు రూ. 11లక్షల విలువైన వెండితో తయారుచేసిన సర్వాభరణాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం చేయించి వెండి ఆభరణాలు అలంకరించి ఆలయ కార్యనిర్వాహణ అధికారి సత్యనారాయణకు సమర్పించారు.

స్వామివారికి వెండి ఆభరణాలు అందజేసిన వారిలో బొల్లం యాకయ్యలింగం –భారతలక్ష్మి దంపతుల కుమారులు బొల్లం నాగేశ్వర్‌రావు–సరస్వతి, బొల్లం శివకుమార్–శ్రీలత, బొల్లం రవీందర్(లేట్)–లక్ష్మి దంపతులు ఉన్నారు.

–కాగా ఆలయంలో నేడు చండీహోమం, 23న శమీపూజ, తదుపరి స్వామివారి గ్రామసేవ, 24న పూజా కార్యక్రమం, 25న అమ్మవారి గ్రామసేవ, తదుపరి నిమజ్జనం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు.

## రూ. లక్ష నగదుతో అమ్మవారికి అలంకరణ



**కారేపల్లి, అక్టోబర్ 21, (ప్రభాతవార్త) :**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం కారేపల్లి మండల పరిధిలోనే కారేపల్లి క్రాస్ రోడ్‌లో గల దుర్గామాతను రూ. లక్ష నగదుతో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. ఏపూరి లక్ష్మీనారాయణ, భారతి, తేజస్విని, సతీష్ దంపతులు రూ. లక్ష నగదు దండను ఏర్పాటు చేసి పీటలపై కూర్చొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.




## గేటు కారేపల్లిలో కన్నుల పండుగగా బతుకమ్మ వేడుకలు



**కారేపల్లి, అక్టోబర్ 21, (ప్రభాతవార్త) :**
కారేపల్లి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో శనివారం రాత్రి కనుల పండుగగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. గ్రామ సర్పంచ్ భూక్యా కల్పన ఆధ్వర్యంలో మహిళలు కూడలిలో ఒక వద్దకు చేరి బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి ఆటలు ఆడుతూ భక్తి శ్రద్దలతో బతుకమ్మలను కొలిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ కల్పన మాట్లాడుతూ.... గ్రామాలలో మహిళలందరూ ఒక వద్దకు చేరి ఇలా బతుకమ్మ ఆడటం వలన రాబోయే తరాలకు సంస్కృతి, సాంప్రదాయాల పట్ల మరింత గౌరవాన్ని పెంపొందించినవారు అవుతారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే బతుకమ్మకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు దక్కిందని అన్నారు. బతుకమ్మ పండుగకు మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ది మరోకసారి తెలుస్తుందన్నారు. ప్రతి గ్రామంలో ఇలానే సంస్కృతి, సాంప్రదాయాలు పెంపొందించే విధంగా ప్రజలందరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## శివకు బీఆర్ఎస్ నేతల నివాళి



**కారేపల్లి, అక్టోబర్ 21, (ప్రభాతవార్త) :**
మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామ పంచాయితీ లావుడ్యాతండా గ్రామానికి చెందిన లావుడ్యా శివ ఇటీవల కాలంలో మృతి చెందారు. శనివారం జరిగిన దశదిన కర్మకు మండల బీఆర్ఎస్ నాయకులు హాజరై శివ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమాచారం తెలుసుకున్న ఇన్‌కమ్ ట్యాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ మృతుని కుమారుడు సూర్యతండా పంచాయితీ కార్యదర్శి సంతోష్‌ను ఫోన్‌లో పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, జడ్పీటీసీ జగన్ నాయక్, వెంకటేవనస్వామి, దేవాలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, నాయకులు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం రిజర్వాయర్ నుండి సాగునీరు విడుదల

**వైరా రూరల్,అక్టోబర్21,(ప్రభాతవార్త):**
వైరా రిజర్వాయర్ క్రింద చివరి ఆయకట్టు భూములు నీరు అందక ఇబ్బందిపడుతున్న విషయాన్ని తెలుసుకున్న వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్ధి బానోతు మదన్‌లాల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ దృష్టికి నీటిపారుదలశాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లి పంటల నీటి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా స్పందించిన కలెక్టర్ నీటిపారుదలశాఖ అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేస్తామని తెలిపిన కలెక్టర్ సంబంధిత నీటిశాఖ అధికారులకు రిజర్వాయర్ క్రింద ఆయకట్టు భూములకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో స్పందించిన అధికారులు సోమవారం వైరా రిజర్వాయర్ నుండి సాగునరు విడుదల చేయనున్నారు.

## వీరభద్రునికి సర్వాభరణాలు





*కురవి, అక్టోబర్21, ప్రభాతవార్త*

భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారికి మహబూబాద్‌కు చెందిన బొల్లం కుటుంబీకులు రూ.11లక్షల విలువైన వెండితో తయారుచేసిన సర్వాభరణాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం చేయించి వెండి ఆభరణాలు అలంకరించి ఆలయ కార్యనిర్వాహణ అధికారి సత్యనారాయణకు సమర్పించారు. స్వామివారికి వెండి ఆభరణాలు అందజేసిన వారిలో బొల్లం యాకయ్యలింగం -భారతలక్ష్మి దంపతుల కుమారులు బొల్లం నాగేశ్వర్‌రావు-నరస్వతి, బొల్లం శివకుమార్-శ్రీలత, బొల్లం రవీందర్(లేట్)-లక్ష్మి దంపతులు ఉన్నారు.

-కాగా ఆలయంలో నేడు చండీహోమం, 23న శమీపూజ, తదుపరి స్వామివారి గ్రామసేవ, 24న పూజా కార్యక్రమం, 25న అమ్మవారి గ్రామసేవ, తదుపరి నిమజ్జనం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు.

## మిరపపంట నష్టపరిహారం చెల్లించాలి



*కురవి, అక్టోబర్21, ప్రభాతవార్త*

గుబ్బతెగులుతో పంటనష్టపోయిన మిరప రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా నిర్మాణ బాధ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గుబ్బతెగులు సోకిన మిరప పంటను రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిరప పంటను రైతులు ఎన్నో ఆశలతో సాగుచేస్తున్న క్రమంలో గుబ్బతెగులు సోకి పూత, కాత లేకుండా నిట్టనిలువునా ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. రకరకాల మందులను పిచికారి చేసి అప్పులపాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యానవనశాఖకు సంబందించిన అధికారులు కళ్ల ఉండి చూడలేని కబోదిలా వ్యవహరించడం రైతాంగంపట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులపై చర్యలు తీసుకొని పంటనష్ట పరిహారాన్ని పరిశీలించి ఇప్పటికైనా రైతాంగానికి పంటనష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు నాగేశ్వర్‌రావు, నాయకులు పొగుల శ్రీనివాస్‌గౌడ్, కరణం రాజన్న, కురియాల వీరన్న, కృష్ణ, శివ, అశోక్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్21, ప్రభాతవార్త*

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో ఘనంగా సంబరాలు అంబరాన్నంటాయి.ఇందులో భాగంగామండలంలోని సోమ్లతండా గ్రామపంచాయతీ పరిధిలోని హనుమాన్ ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహానికిశనివారంప్రత్యేకపూజాకార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామస్తులు కోలాటాలు, చిరుత భజనలు తదితర పాటలు పాడుతూ సంబరాలు ఘనంగా నిర్వహిం చారు.ఈ పూజా కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు దర్శనం

*తల్లాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



తల్లాడలో గల శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరి అవతారంలో అందంగా తీర్చిదిద్దారు. ఆలయ నిర్వాహకులు లగడపాటి నెహ్రూ, మాధవిల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## సంగయ్య కుటుంబానికి కానిస్టేబుళ్ళ చేయూత



*తల్లాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

ఇటీవల మండల పరిధిలోని మల్లారం గ్రామంలో గుండెపోటుతో మృతిచెందిన అద్దంకి సంగయ్య కుటుంబానికి గ్రామంలోని కానిస్టేబుళ్ళు నిత్యావసర వస్తువులతో పాటు రూ. 20 వేల నగదు అందజేశారు. గ్రామంలో సౌమ్యుడిగా పేరున్న సంగయ్య మరణంతో కానిస్టేబుళ్ళు తమ వంతు కర్తవ్యంగా కుటుంబానికి చేయూతనందించారు. గతంలో కూడా కానిస్టేబుళ్ళుగా పనిచేస్తున్న వారు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఉదారత చాటుకున్నారు.

## ఎమ్మెల్యే పరామర్శలు



*తల్లాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నారాయణపురంలో పలువురిని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వేమిరెడ్డి వెంకటరెడ్డి, అలాగే నారాయణపురంలో పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు సంగసాని విజయ్ కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



*తల్లాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో మండల పరిషత్ సిబ్బంది పంచాయితీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్నికల కోడ్ నిబంధనలు అమలులో ఉండుటతో అధికారులకు నాయకుల తాకిడి లేకుండా పోయింది. దీంతో పంచాయితీ కార్యదర్శులు, పంచాయితి సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది ఎంచక్కా మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పూలకు ఎన్నికల నిబంధనల పొస్టర్లు అతికించి, సరదాగా గడిపారు. పంచాయితీ కార్యదర్శులు మాత్రం ఇటీవలే రెగ్యులర్ కావడంతో వారి ఆనందాన్ని బతుకమ్మ రూపంలో కనబరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఈఓ. వై. సువర్ణ ఉమ, కార్యదర్శులు యాకుబ్ పాషా, కె. నాగేశ్వరరావు, సాయి, సుధారాణి, ఉషారాణి, మంకెన సుజాత, షేక్ యాకుబ్, సురేష్, కృపావరం, హైమావతి, శైలజ, శివ తదితరులు పాల్గొన్నారు.




## కౌలు రైతులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలి



*కల్లూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కౌలు రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సాయిన్ని రామారావు కోరారు. శనివారం మండల పరిధిలోని ముచ్చవరం, లింగాల గ్రామాలలో ఆయన పర్యటించి కౌలు రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు సాగు నీరు సకాలంలో అందక పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు యరమల రామిరెడ్డి, నందం గోపాలం, మూడు నక్రు, మాలోత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోలాటాల కర్రలు వితరణ



*తల్లాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మలు ఆడే సెంటర్ల వద్ద లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో తల్లాడ ఎన్టీఆర్ కాలనీలో కోలాటల కర్రలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గ్యాట్ వైస్ కోఆర్డినేటర్ దారా శ్రీనివాసరావు, డిసి పూలబాల వెంకటేశ్వర్లు, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, యూనివర్శల్ కరస్పాండెంట్ ప్రసన్న, కోలాటాల బృందం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్21, ప్రభాతవార్త*

రాష్ట్రంలో త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని వి.ఎస్ లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ పర్కాల వెంకన్న అన్నారు. శనివారం మండలంలోని వి.ఎస్ లక్ష్మీపురం గ్రామంలోని ఆయన నివాసంలో మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షలు అమలుకు నోచుకొని హామీలు ఇస్తున్నారని వాటిని ప్రజలు ఎవరు నమ్మరని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజల్లో సిఎం కేసీఆర్‌పై ప్రగాఢ నమ్మకం ఉందని రాబోయే ఎన్నికల్లో సిఎం కేసీఆర్ హాట్రిక్ కొట్టడం ఖాయం అన్నారు.

## దుర్గామాతకు చైర్మన్ పాండురంగారెడ్డి పూజలు

*పెద్దపూర, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

మండలంలోని చలకుర్తి గ్రామంలో భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన భవాని మాత మండపాన్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయతో అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలన్నారు.

# పేద ప్రజల సంక్షేమం కోసమే బిఆర్ఎస్ మ్యానిఫెస్టో





*నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*
పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసమే బిఆర్ఎస్ మ్యానిఫెస్టో అని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. శనివారం అజయ్‌తండా, బైరవునిపల్లి, మంఢ్రాజుపల్లి, చెన్నారం గ్రామాలలో బిఆర్ఎస్ గ్రామ కమిటి సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్ధి కందాళ ఉపేంద రరెడ్డి విజయం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. ఆయా గ్రామ సమావేశాలలో బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలను ఆయన విడుదల చేసారు. ఈ సందర్భంగా అజయ్‌తండా గ్రామం నందు 5కుటుంబాలు, చెన్నారం గ్రామం నందు 2కుటుంబాలు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన వారందరికి ఆయన గులాబి కండువాలను కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మంఢ్రాజుపల్లి గ్రామ సర్పంచ్ నెల్లూరి అనురాధ, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, అజయ్‌తండా గ్రామ సర్పంచ్ బాణోత్ పార్వతి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, నల్లాని మల్లిఖార్జునరావు, బచ్చలకూరి శ్రీనివాసరావు, బాణోత్ శంకర్, చాగంటి మధుసూదనరావు, కోదాటి శ్రీనివాసరావు, పెద్దపాక వెంకటేశ్వర్లు, కాటూరి ప్రసాదు, కుక్కల సామేలు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# అందరి అభివృద్ధి వైఎస్ఆర్ టిపితోనే సాధ్యం

## వైఎస్ఆర్ టీపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు బానోత్ సుజాత




*కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*
ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్ళిన ఇద్దరిని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైఎస్ఆర్ టీపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు బానోత్ సుజాత మంగీలాల్ అన్నారు. మండల కేంద్రమైన కామేపల్లిలోని మండల పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె ప్రసంగించారు. అందరి అభివృద్ధి వైఎస్ఆర్ టిపితోనే సాధ్యం అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సకల జనుల భద్రతకు కృషి చేయడం జరుగుతుందన్నారు. వైఎస్ఆర్ టీపీతోనే సుపరిపాలన ప్రజలకు లభిస్తుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ అందించిన సుపరిపాలన, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే పార్టీ లక్ష్యమని అన్నారు. పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో రాష్ట్రంలో వైఎస్ఆర్ టీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొనేందుకే వైఎస్ షర్మిల 3800కిలో మీటర్లు పాదయాత్ర చేశారన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో పార్టీ గెలుపు తథ్యం అన్నారు. వైఎస్ఆర్‌టీపీ జెండా ఎగురవేస్తామని ఆమె ధీమాను వ్యక్తం చేశారు. అనంతరం మండల పరిధిలోని గ్రామాల్లో గడప గడపకు వైఎస్ఆర్ టీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రెడబోతు సత్తిరెడ్డి, ఇల్లందు నియోజకవర్గ స్టీరింగ్ కమిటి సభ్యులు పైజుద్దీన్, నాయకులు ఎం.దుర్గారెడ్డి, రుద్ర హన్మంతరావు, చింతల శ్రీను, బిల్లు నాయక్, డి.సింహాచారి, రామ్మూర్తి, నాగు, దొంతి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలలో ఆకట్టుకున్న మహిళల కోలాట ప్రదర్శన





*కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*
మండల కేంద్రమైన కామేపల్లిలో 8వ,రోజు శనివారం బతుకమ్మ వేడుకలు కోలాహలంగా నిర్వహించారు. బతుకమ్మ సంబురాల్లో భాగంగా వెన్నెముద్దుల బతుకమ్మ పేరుతో మహిళలు బతుకమ్మలను పేర్చి అటలాడారు. గౌరమ్మకి వెన్నతో చేసిన నైవేద్యాన్ని సమర్పించారు. ఈ వేడుకలు ముగింపు దశలో ఉండటంతో అత్యధికంగా మహిళలు వివిధ రకాల ప్రకృతి పూలతో బతుకమ్మలు పెద్ద సంఖ్యలో పేర్చుకొని ఆట పాటలతో సందడి చేశారు. ఇందిరాగాంధీ సెంటర్, శివాలయం వీధి, గ్రామ పంచాయితీ కార్యాలయం, గోపాలపురం, ఎన్టీఆర్ సెంటర్, ఆంజనేయ స్వామి దేవాలయం తదితర ప్రాంతాల్లో మహిళలు చిన్నారులు, వృద్దులు సైతం బతుకమ్మ ఆటలు ఆడి పాటలు పాడారు. మహిళల కోలాట ప్రదర్శన అందర్నీ అలరించాయి.

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిక

*కొత్తగూడ అక్టోబర్ 21 ప్రభాతవార్త*
మండలంలోని గుండం గ్రామపంచాయితీ పరిధిలోని గుండం, ఆదిలక్ష్మిపురం గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీనీ వీడి బీఆర్ఎస్ పార్టీలో సర్పంచ్ గట్టి బాబు అధ్యక్షతన మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు ఆధ్వర్యంలో గుండం నుండి బిట్ల వెంకన్న, కనకం సోమయ్య, మద్ది నర్సయ్య, వడ్డే పోషాలు, ఆదిలక్ష్మిపురం నుండి చింత శ్రీకాంత్, వాసం వంశీ, ఈక కళ్యాణ్, పొనక ప్రశాంత్, వేల్పుల నరేష్ లకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బేరబోయిన సదానందం, గుళ్ళపల్లి శ్రీను, బోడ రవి, గ్రామపార్టీ నాయకులు ఉత్తరయ్య, కంది అనీల్‌రెడ్డి, దానం నారాయణ, బొల్లం రాంమోహన్, గట్టి వీరస్వామి, సత్యనారాయణ, తుంపల్లి వినయ్, దానం వెంకన్న, రాంబాబు, తోట మాదవులు, కొట్టె వెంకన్న, కంది వెంకన్న, పొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ బానోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.




# 15 వందల మంది భక్తులకు అన్నదానం



*నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*
శ్రీదుర్గామాత నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి లోని రామాలయం నందు 15వందల మంది భక్తులకు అన్నదానం చేసారు. ఈ అన్నదానం కార్యక్రమాన్ని భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం వేడుకలు



*నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నందు శ్రీస్వామి వారి అధ్యయన, బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రాత్రి శ్రీవేంకటేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవం కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఓరుగంటి నారాయణరావు, సౌజన్య దంపతులు, పోలకం సావిత్రమ్మ కుటుంబ సభ్యులు పీటల మీద కూర్చుని శ్రీస్వామి వారి కళ్యాణంను జరిపించారు. దేవాలయం కార్యనిర్వాహణాధికారి పి.నారాయణాచార్యులు పర్యవేక్షణలో శ్రీస్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కళ్యాణ క్రతువు యాజ్ఞికులుగా ప్రతాపురం పవన్‌కుమార్ ఆచార్యులు, శేషబట్టర శశికిరణ్ఆచార్యులు, ఆలయ అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, సహయ అర్చకులు చిలకమర్రి హేమంతాచార్యులు నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కెప్టెన్ బంజరలో సాంప్రదాయ బద్దంగా అఖండ దిపోత్సవం

*కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*



దేవి నవరాత్రుల సందర్భంగా కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో అఖండ దిపోత్సవంను శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో, సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసశర్మ, గ్రామ సర్పంచ్ గుంపెనపల్లి అనంతరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ పెద్దలు, దీక్ష స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



**ఖమ్మం, అక్టోబర్ 21, ప్రభాతవార్త ః** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజీన శనివారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్, ఇతర రాష్ట్ర ఉన్నత స్ధాయి అధికారులతో కలిసి ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు ఎంసీఎంసీ నగదు, బంగారం పట్టివేత, సివిజిల్ యాప్ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ , పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్‌లతో కలిస ఇనూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అదికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ.... జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే పిర్యాధులను త్వరితగతిన పరిష్కరించాలని, రాజకీయ పార్టీల, అభ్యర్ధుల నుంచి వచ్చే ఫిర్యాదులకు తీసుకున్న చర్యలపై లిఖిత పూర్వక సమాధానం తప్పనిసరిగా అందించాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు న్విహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్ధుల నుంచి సువిధ యాప్ ద్వారా అఫ్‌లైన్‌లో వచ్చే ధరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని, క్షేత్రస్ధాయిలో జరిగే ఎన్నికల ప్రచారంలో వినియోగించే ఆడియో, వీడియోలను పరిశీలించి ఎంసీఎంసీ దృవీకరించాలని, ప్రతిరోజు ఎంపీఎంసి, సువిధ యాప్, ఆప్‌లైన్ దరఖాస్తులపై ఎన్నికల అధికారి దృష్టి సారించాలన్నారు. ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీలలో నగదు సీజ్ చేసే సమయంలో సంబంధిత వ్యక్తులకు సీజ్‌చేస్తున్న నగదు, బంగారం వివరాలు, ఎక్కడ అప్పీల్ చేయాల్సి ఉంటుందనే అంశాలను తెలియజేస్తూ రశీదు తప్పనిసరిగా అందించాలన్నారు. సీజ్ చేసిన బంగారం, నగదు రూ. 10లక్షలు కంటే తక్కువైతే వెంటనే జిల్లా స్ధాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌కు అప్పగించాలని, రూ. 10లక్షలు కంటే ఎక్కువ నగదు సీజ్‌చేస్తే ఐటీ అధికారులకు అప్పగించాలని అన్నారు. సదరు నగదుపై వచ్చే ఆపీల్‌లను సంబందిత గ్రీవెన్స్ సెల్, ఐటీ అధికారులు పరిశీలించి నిబందనలు, ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారన్నారు. ఎన్నికల సమయంలో మనం సీజ్ చేసే నగదు, బంగారం, మద్యం ఇతర విలువైన అభరణాల గురించి మీడియాకు సమాచారం అందించాలని, అదే విధంగా సంబంధిత వ్యక్తులు చేసి,న అప్పీల్ అనంతరం విడుదల చేసే నగదు వివరాలు సైతం ప్రెస్‌కు అందించాలని, దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు నివేదిక నిర్ణీత నమూనాలో సమర్పించాలని అన్నారు. ఎన్నికల విధులునిర్వహించే ప్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలైన్స్ బృందాలు, వీడియో సర్వేలెన్స్ బృందాలతో పాటు తప్పనిసరిగా వీడియో కెమోరా సౌకార్యం ఉండాలని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిదులు అందించే ఫిర్యాదులను సైతం దృష్టిలో ఉంచుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్‌లు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, సామాజిక మాధ్యమాలలో ఎన్నికల నిర్వహణపై వస్తున్న వద్దంతులు, అపోహాలను నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై అదిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విసృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ వీడియో సమావేశంలో డీసీవో విజయకుమారి, సీపీఓ ఏ శ్రీనివాస్, డీపీఆర్వో ఎంఎ గౌస్, ఎసీపీ గణేష్, ఎన్నికల విభాగ తహాశీల్దార్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మవారు

## -అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించిన మహిళా భక్తులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవ ప్రయుక్త విజయదశమి శ్రీరామాయణ పారాయణ మహోత్సవాలు భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో అంగ రంగవైభవంగా జరుగు తున్నాయి. ఈ శరన్నవరాత్రి మహోత్సవాల్లో దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మి తాయారమ్మ సన్ని ధిలో అమ్మవారు అష్టలక్ష్మి అవతారాలలో భక్తులకు దర్శనమిస్తారు. కాగా శనివారం ఏడవరోజు అమ్మవారు ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లటి చీర, కింద రెండు చేతులలో వీణ, పై రెండు చేతుల్లో తులసీ మాల, గ్రంథం, ధరించి హంస వాహనం మీద కూర్చొని భక్తులను కరుణించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు మాట్లాడుతూ.. అమ్మవారిని సేవించినట్లు అయితే కనుక విద్య, అభివృద్ధి, ఐశ్వర్యం అమ్మవారు ప్రసాదిస్తారని వెల్లడించారు. ఈ నేపథ్యంలో అర్చకస్వాములు శనివారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు శ్రీలక్ష్మి అమ్మవారి సన్నిధిలో అభిషేకం, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు దేవస్థాన ఆవరణంలోని చిత్రకూటమండపంలో సామూహిక శ్రీరామాయణ పారాయణము, మధ్యాహ్నం 3.30 గంటల నుండి 5 గంటల వరకు శ్రీలక్ష్మితాయారమ్మ వారి సన్నిధిలో మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన, సాయంత్రం 5.30 గంటల నుండి 7 గంటల వరకు విశేష దర్బారు సేవ, నివేదన మహామంత్రపుష్పము ప్రసాద గోష్టి, 7 గంటల నుండి 8.30 గంటల వరకు చిత్రకూట మండపంలో శ్రీరామయాణ ప్రవచనము నిర్వహించారు. రాత్రి 7.30 గంటల నుండి 8.30 గంటల వరకు శ్రీ స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.



# బీఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరం వీడీఓస్ కాలనీలోని ఓ ప్రైవేట్ హోటల్ నందు బీఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు. బిచ్చాల తిరుమలరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు, న్యాయవాదులు పొట్ల శ్రీకాంత్, కొత్తా వెంకటేశ్వరరావు, మామునేని మురళీధర్ రావు, మల్లాది వాసుదేవ రావు, మేకల సుగుణరావు, పులిపాటి ప్రసాద్, వనం కృష్ణవేణి పాల్గొన్నారు.



# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు వివి ప్యాట్స్ వినియోగంపై సంపూర్ణ అవగాహన అవసరం





## సెక్టార్ అధికారులకు ప్రత్యేక శిక్షణ

**ఖమ్మం,అక్టోబర్ 21, ప్రభాతవార్త ః** శాసనసభ సాధ్వారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు,వివి ప్యాట్స్ వినియోగం తీరుపై సంపైర్ణ అవగాహన పెంపొందించుకోవాలని కమిషనింగ్‌లో చేయవల్సి న విదులపై మాస్టర్ ట్రైనర్ శ్రీరాం శనివారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో 5నియోజకవర్గాల సెక్టార్ అధికారులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ వివిప్యాట్స్‌పై శిక్షణ నిర్వహించారు. కమీషనింగ్‌లో బ్యాలెట్ యూనిట్‌లో బ్యాలెట్ పేపర్ అమరిక , పోటీలో ఉన్న అభ్యర్ధుల లిస్టు, మాక్‌పోల్ చేసి వచ్చిన ఏజెంట్లకు మాక్‌పోల్ ఈవీఎం రిజల్ట్ చూపించడం, ఈవిఎమ్‌లు, వీవీప్యాట్స్ వినియోగం తీరుపై అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రారంభించుటకు ముందు మాక్ పోలింగ్ నిర్వహించి క్లీయర్ చేయాలన్నారు. ఈవిఎంలు, వీవీప్యాట్స్ కనెక్షన్‌లు సరిగా కనెక్ట్ చేసింది లేనిది సరిచూసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం శిక్షకులు వీటికి సంబందించిన మ్యాన్యువల్స్‌పై సంపూర్ణ అవగాహన కలిగి సిద్దంగా ఉండాలన్నారు. ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించి విధులు నిర్వర్తించాలని, ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ ప్రక్రియ,మాక్ పోలింగ్ ప్రక్రియను ఎలా చేయాలన్న పద్దతులపై మాస్టర్ ట్రైనర్ శిక్షకులకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ మాయంక్‌సింగ్, నోడల్ అధికారి విజయనిర్మల, మాస్టర్ ట్రైనర్స్ కె శ్రీరామ్, మదన్‌గోపాల్, 5నియోకజవర్గాల సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రికి వస్తున్న అయోధ్య బాలరాముడు

## -రథయాత్రకు ఏర్పాట్లు చేసిన శ్రీనృసింహ సేవా వాహిని

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త:



దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారు భార్గవ్ పిక్చర్స్ వారు తయారుచేసిన విగ్రహం అయోధ్యలోని సరయు నది తీరంలో ఒక ప్రాంతంలో ప్రతిష్ట కానున్న బాలరాముని విగ్రహాన్ని ఆదివారం ఉదయం 8 నుండి 10 వరకు భక్తుల సందర్శనార్థం తీసుకు రానున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి తెలిపారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ..ఆయోధ్య ఆథారిటీ వారు నిర్ణయించిన సరియు నదీ తీరంలో ఒక ప్రాంతంలో ప్రతిష్ట కానున్న బాలరాముణ్ణి దక్షిణ అయోధ్యగా విరాజల్లుతున్న భద్రాద్రి దివ్య క్షేత్రానికి వచ్చి భక్తులకు దర్శనభాగ్యాన్ని కల్పించాలని ఆ అదృష్టం ప్రతి ఒక్క రామభక్తునికి దక్కాలని అన్నారు. భద్రాద్రి దివ్య క్షేత్రానికి తీసుకురానున్నట్లు తెలియజేశారు. ఈ బాల రాముని రథయాత్రలో భక్తుల, ప్రముఖులు, రామభక్తులు, ప్రతి ఒక్క హైందవ ధర్మ సంఘ సభ్యులు తప్పనిసరిగా స్వామివారికి అంగరంగ వైభవంగా స్వాగతం పలకాలని, బాలరాముని దర్శనం కేవలం మూడు గంటల మాత్రమే ఉంటుందని, ఉదయం 6 నుంచి 9 గంటలు వరకు, తదనంతరం బాలరాముని విగ్రహం వివిధ ప్రాంతాల మీదుగా అయోధ్యకు చేరుకుంటుందని, కావున భక్తుల గమనించి ఇది మన అందరికీ ఈ రామచంద్ర మూర్తి ప్రసాదించిన వరంగా భావించి అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ స్వామివారిని దర్శించి తరించాలని సూచించారు.